ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -66 పేజీలు - 8 వెల - 03/- గురువారం 25 జూన్ 2026





# ఏపీలో సువర్ణ అధ్యాయం

## ..జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు.

- రాయలసీమ రతనాలసీమగా మారబోతోంది
- జొన్నగిరి గోల్డ్ మైన్‌తో ఇక్కడి ప్రజల జీవితాలు మారుతాయి
- భవిష్యత్‌లో దేశమంతా జొన్నగిరి గురించే మాట్లాడుతుంది
- శరవేగంగా సీమ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం
- గొడ్డలి పార్టీ కుల రాజకీయాలతో అప్రమత్తంగా ఉండాలి



**తుగ్గలి/జొన్నగిరి, జూన్24 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో సువర్ణాధ్యాయం ప్రారంభమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్సులో బంగారం వెలికితీతతో సీమకు పునర్ వైభవం రానుందని అన్నారు. బుధవారం సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలోని జొన్నగిరిలో పర్యటించారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్సులో జియో మైసూర్ - డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు ఏర్పాటు చేసిన గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించారు. ప్లాంట్ విస్తరణలో భాగంగా రెండో యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బంగారం శుద్ధి కోసం బంగారు ఖనిజంతో కూడిన మట్టిన తీసుకెళ్లే భారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.

మిగతా 2. 4లో.




## మంగళగిరిలో ఏపీఎల్ సందడి...

- ట్రోఫీ ఆవిష్కరించిన రామ్ చరణ్
- యువ ప్రతిభను వెలికితీయడానికి ఈ లీగ్ గొప్ప వేదిక అన్న గ్లోబల్ స్టార్
- ప్రారంభమైన భీమవరం బుల్స్, క్యాపిటల్ అమరావతి రాయల్స్ మ్యాచ్
- జూన్ 30న ఏపీఎల్ ఫైనల్ మ్యాచ్
- పాల్గొన్న కేంద్ర మంత్రి, ఏసీఏ అధ్యక్షుడు




2లో.

## రెడ్ బుక్ తన పని తాను చేస్తుంది



- వైసీపీ ఫేక్ ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని కేడర్‌కు లోకేశ్ పిలుపు
- అధికారంలోకి వచ్చాక రిలాక్స్ అవ్వడం కోవిడ్ కన్నా ప్రమాదకరమన్న లోకేశ్
- సర్వే ప్రక్రియ కారణంగా ఇంటింటికీ ప్రచారం కార్యక్రమం జులై 10కి వాయిదా
- కూటమి బంధం దీర్ఘకాలం కొనసాగుతుందని, అంతా కూటమి ధర్మానికి కట్టుబడాలని సూచన

**అమరావతి/ జూన్24 (రిపబ్లిక్ న్యూస్):**
గొడ్డలి పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని, ఫేక్ వార్తలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని, అదే సమయంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి-సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని

మిగతా 2లో.

## తెలంగాణ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు..!

- కేంద్ర సర్వీసుల నుంచి సొంత కేడర్‌కు వచ్చిన సీనియర్ ఐఏఎస్
- ఈ నెల 30న ప్రస్తుత సీఎస్ కె. రామకృష్ణారావు పదవీ విరమణ
- కేంద్రంతో సమన్వయం కోసమే రేవంత్ రెడ్డి వ్యూహాత్మక ఎంపిక

**హైదరాబాద్ జూన్24 (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ)గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియామకం దాదాపు ఖరారైంది. ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో ఉన్న ఆయనను తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్రం రిలీవ్ చేసింది. ప్రస్తుత సీఎస్ కె. రామకృష్ణారావు పదవీ కాలం జూన్ 30తో

మిగతా 2లో.



## నేడు తుంగభద్ర ప్రాజెక్టు కొత్త స్పిల్‌వే గేట్ల ప్రారంభోత్సవం

### నేడు ఒకే వేదికపైకి ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంలు

- రూ. 51 కోట్ల వ్యయంతో ఆరు నెలల్లో గేట్ల నిర్మాణం పూర్తి
- 2024 వరదల్లో గేటు కొట్టుకుపోవడంతో పటిష్ఠ చర్యలు
- హోస్పేటలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొననున్న నేతలు



2లో.

## 'ఎస్ఐఆర్'పై సీఎం రేవంత్ ఫోకస్..

- నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్!
- నిర్లక్ష్యం చేస్తే ఇన్‌చార్జిల మార్పు తప్పదని స్పష్టం
- పది రోజుల పాటు నేతల పనితీరుపై నిఘా
- పేదల ఓటు హక్కులను కాపాడాలని పిలుపు



**హైదరాబాద్ జూన్24 (రిపబ్లిక్ న్యూస్):**
ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలక అంశంగా పరిగణిస్తోంది. ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించే నేతలపై కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైతే నియోజకవర్గ ఇన్‌చార్జిలను

మిగతా 2లో.




## త్వరలో బీసీ రక్షణ చట్టం

### - బిసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి,జూన్24 (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ బీసీల ఆత్మగౌరవం, రక్షణ, సామాజిక న్యాయం కోసం "బీసీ రక్షణ చట్టం-2026" చట్టం తీసుకొస్తున్నట్లు బిసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత చెప్పారు. కూటమి ప్రభుత్వం గడచిన రెండేళ్లలో శాఖాపరంగా చేపట్టిన ప్రగతిని సచివాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇటువంటి చట్టం తీసుకురావడం దేశంలోనే మొట్టమొదటిసారన్న మంత్రి ఈ చట్టంతో 138 బీసీ కులాలకు రక్షణ లభిస్తుందని అన్నారు. ఇప్పటికే బీసీ రక్షణ చట్టం తుది ముసాయిదా సిద్ధమైనట్లు పేర్కొన్నారు. బీసీ రక్షణ చట్టం కోసం బీసీ మంత్రులు ఇప్పటికే మూడు పర్యాయాలు సమావేశమయ్యారని, బీసీ రక్షణ చట్టం అసెంబ్లీలో ఆమోదం పొందగానే, కేంద్రానికి పంపించనున్నట్లు తెలిపారు

మిగతా 2లో.

## సాయికృష్ణది లాకప్ డెత్

- సిట్ నిర్ధారణ..విజయవాడ కోర్టుకు రిమాండ్ రిపోర్ట్ సమర్పణ
- సీసీటీవీ ఫుటేజ్ డిలీట్, మృతదేహం మాయం చేశారని వెల్లడి
- కృష్ణా లంక సీఐ నాగార్జునకు 14 రోజుల రిమాండ్
- దర్యాప్తునకు సీఐ సహకరించడం లేదని సిట్ ఆరోపణ

**విజయవాడజూన్24 (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన విజయవాడ యువకుడు గాదె సాయికృష్ణ అదృశ్యం కేసు కీలక మలుపు తీసుకుంది. ఇది అదృశ్యం కేసు కాదని, పోలీసు కస్టడీలో జరిగిన మరణం (లాకప్ డెత్) అని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించి సస్పెండైన కృష్ణలంక సీఐ నాగరాజుకు

మిగతా 2లో.



# సాయికృష్ణది లాకప్ డెత్

**మొదటిపేజీ తరువాయి**

విజయవాడ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. సిట్ కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలను వెల్లడించింది. మే 6న మార్కాపురం నుంచి సాయికృష్ణను అదుపులోకి తీసుకుని కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తరలించారని, అక్కడ కస్టడీలో చిత్రహింసల వల్లే అతను మరణించాడని తెలిపింది. తన కొడుకు పోలీస్ స్టేషన్‌లో తీవ్రగాయాలతో, అపస్మారక స్థితిలో కనిపించాడని సాయికృష్ణ తల్లి చెప్పిన విషయాన్ని కూడా సిట్ ప్రస్తావించింది.లాకప్ డెత్‌ను కప్పిపుచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు జరిగాయని సిట్ పేర్కొంది. మే 1 నుంచి జూన్ 1 వరకు పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను ఉద్దేశపూర్వకంగానే డిలీట్ చేశారని నివేదికలో స్పష్టం చేసింది. అంతేకాకుండా, సాయికృష్ణ మృతదేహాన్ని మాయం చేశారని, దాన్ని ఖననం లేదా దహనం చేసేందుకు ప్రయత్నించారని సిట్ తెలిపింది. ఇప్పటికీ మృతదేహం లభ్యం కాలేదని పేర్కొంది. సీఐ నాగరాజు ఉద్దేశపూర్వకంగానే ఆధారాలను నాశనం చేసినట్టు తెలుస్తోందని సిట్ పేర్కొంది.సీఐ నాగరాజు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని, తప్పుదోవ పట్టించే సమాధానాలు ఇస్తున్నారని సిట్ ఆరోపించింది. సాయికృష్ణను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచకుండా అక్రమంగా నిర్బంధించి, హైకోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని కూడా రిపోర్టులో పేర్కొన్నారు. కాగా, నిన్న 5 గంటల సుదీర్ఘ విచారణ అనంతరం సీఐ నాగరాజును సిట్ అధికారులు అరెస్ట్ చేయడం తెలిసిందే. ఈ క్రమంలో నాగరాజును జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచగా, జులై 8 వరకు రిమాండ్‌కు తరలించారు. కేసు చాలా సంక్లిష్టంగా ఉందని, దర్యాప్తునకు మరింత సమయం అవసరమని సిట్ కోర్టుకు విన్నవించింది. కేసు దర్యాప్తు నేపథ్యంలో, పోలీస్ శాఖ ఇప్పటికే సీఐ నాగరాజును విధుల నుంచి సస్పెండ్ చేసింది.

# ‘ఎస్ఐఆర్’పై సీఎం రేవంత్ ఫోకస్..

**మొదటిపేజీ తరువాయి**

మార్చేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.

బుధవారం పార్టీ నేతలతో నిర్వహించిన జూమ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఐఆర్‌పై విస్తృతంగా చర్చించారు. ఓటరు జాబితాల నుంచి నిజమైన ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందన్న నివేదికల నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వచ్చే పది రోజుల పాటు నేతల పనితీరును పరిశీలిస్తామని, అలసత్వాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.గ్రామీణ స్థాయిలో అవగాహన పెంచడంలో సర్పంచ్‌లు కూడా చురుగ్గా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ అంశం చాలా సున్నితమైనదని, కొందరు నాయకులు దీన్ని తేలిగ్గా తీసుకుంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లా వారీగా నివేదికలు తనకు అందాయని, పార్టీకి నష్టం కలిగే పరిస్థితులను చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు.

ప్రతి నియోజకవర్గంలో మరిన్ని అవగాహన సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ బాధ్యతలను ఇన్‌చార్జి మంత్రులకు అప్పగించారు. ముఖ్యంగా పేదల ఓటు హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఓటు కోల్పోతే ఇతర ప్రభుత్వ పథకాలపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని అన్నారు.

రాష్ట్రంలో ఎన్నికల సంఘం గురువారం నుంచి ఇంటింటి ఓటరు ధ్రువీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. జూన్ 25 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించనున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలన్నీ తమ తమ కార్యాచరణను ముమ్మరం చేస్తున్నాయి.

# రెడ్ బుక్ తన పని తాను చేస్తుంది

**మొదటిపేజీ తరువాయి**

తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. విపక్షంలో ఉన్నప్పుడు ఎలా ఉన్నామో, ఇప్పుడూ అదే స్ఫూర్తితో ఉండాలని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా మోపిదేవిలో నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చాక కొందరు కార్యకర్తలు రిలాక్స్ అవుతున్నారని, ఇది కోవిడ్ కన్నా ప్రమాదకరమైన జబ్బు అని లోకేశ్ హెచ్చరించారు. “ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడతాం, అధికారంలోకి రాగానే రిలాక్స్ అయిపోతాం. కష్టకాలాన్ని మర్చిపోకూడదు. చిన్న పొరపాటు జరిగినా అలిగి ఇంట్లో కూర్చోవడం వల్ల నష్టపోయేది టీడీపీ, ఆంధ్రప్రదేశ్ ప్రజలే“ అని హితవు పలికారు. గొడ్డలి పార్టీ సృష్టించిన అడ్డంకులను అధిగమించి అధికారంలోకి వచ్చామని, ఈ స్ఫూర్తిని మరువొద్దని సూచించారు.గత ప్రభుత్వంలో బూతుల మంత్రులు కృష్ణా జిల్లా పరువు తీశారని, కార్యకర్తలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. “మహనీయులు పుట్టిన ఈ జిల్లాలో ఒక బూతుల మంత్రి, ఇంకొకరు కార్యకర్తలను వేధించేవారు. భువనేశ్వరమ్మ గారిని కూడా అవమానించారు. వారి పేర్లను ఎర్రబుక్కులో రాస్తున్నానని ఆనాడే చెప్పాను. రెడ్ బుక్ తన పని తాను చేస్తుంది, దానిపై ఎవరికీ అనుమానాలు అవసరం లేదు“ అని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని లోకేశ్ వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4,000 పింఛను, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద 3 సిలిండర్లు, తల్లికి వందనం రెండో విడత వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,000 టీచర్ పోస్టులు, జాబ్ క్యాలెండర్ ద్వారా 10,000 ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు.వైసీపీ ప్రభుత్వం కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదని, ఆ పనులకే రూ.2,000 కోట్లు ఖర్చయిందని విమర్శించారు. వైసీపీ అబద్ధాన్ని కూడా నిజమని నమ్మించే ఫేక్ పార్టీ అని, వారి తప్పుడు ప్రచారాన్ని గ్రామ, మండల స్థాయిలో ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు.

“ఎస్ఐఆర్“ ప్రక్రియ కొనసాగుతున్నందున ‘ఇంటింటికీ ప్రచారం‘ కార్యక్రమాన్ని జులై 10వ తేదీ నుంచి ప్రారంభిస్తామని లోకేశ్ ప్రకటించారు. బీజేపీ–జనసేన–టీడీపీ కూటమి బంధం దీర్ఘకాలం కొనసాగుతుందని, “నో మిస్ ఫైర్, నో క్రాస్ ఫైర్, నో విడాకులు“ అన్నదే తమ విధానమని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఇతర నేతలు పాల్గొన్నారు.

# నేడు తుంగభద్ర ప్రాజెక్టు కొత్త స్పిల్‌వే గేట్ల ప్రారంభోత్సవం

ఏపీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు సాగు, తాగునీరు అందించే కీలకమైన తుంగభద్ర ప్రాజెక్టుకు కొత్త జవసత్వాలు రానున్నాయి. ప్రాజెక్టుకు కొత్తగా అమర్చిన స్పిల్‌వే గేట్లను నేడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కూడా పాల్గొంటారు. మూడు రాష్ట్రాలకు చెందిన కీలక నేతల సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.తుంగభద్ర ప్రాజెక్టుకు మొత్తం రూ. 51 కోట్ల వ్యయంతో 33 కొత్త స్పిల్‌వే గేట్లను ఏర్పాటు చేశారు. 2024 ఆగస్టులో సంభవించిన వరదల సమయంలో ప్రాజెక్టు 19వ నంబర్ గేటు కొట్టుకుపోయింది. ఇది తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఆ సమయంలో సీనియర్ ఇంజనీర్ కన్నయ్య నాయుడు నేతృత్వంలోని సాంకేతిక బృందం తాత్కాలికంగా స్టాప్–లాక్ గేటును ఏర్పాటు చేసి నీటిని నియంత్రించింది. ఈ ఘటన అనంతరం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రంగంలోకి దిగి ప్రాజెక్టును పరిశీలించింది. భద్రతా కారణాల దృష్ట్యా పాత గేట్లన్నింటినీ తొలగించి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది.ఈ సిఫార్సుల మేరకు ఏపీ, కర్ణాటక రాష్ట్రాలు సంయుక్తంగా పనులు చేపట్టాయి. యుద్ధప్రాతిపదికన కేవలం ఆరు నెలల వ్యవధిలోనే 33 కొత్త గేట్ల నిర్మాణాన్ని పూర్తి చేశాయి. ఈ కొత్త గేట్ల ఏర్పాటుతో వరదల సమయంలో నీటి ప్రవాహాన్ని మరింత సమర్థవంతంగా నియంత్రించవచ్చని, నీటి వృథాను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు.రాయలసీమకు జీవనాడిగా భావించే ఈ ప్రాజెక్టు ద్వారా కుడి ప్రధాన కాలువ కింద కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో సుమారు 1.46 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతోంది. అనేక గ్రామాలకు తాగునీటి అవసరాలు కూడా ఈ ప్రాజెక్టు తీరుస్తోంది. గేట్ల ప్రారంభోత్సవం అనంతరం నేతలందరూ హోస్పేటలో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు.

# తెలంగాణ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు..!

**మొదటిపేజీ తరువాయి**

ముగియనుండటంతో అదే రోజున సంజయ్ జాజు నూతన సీఎస్‌గా బాధ్యతలు చేపట్టనున్నారని అధికారిక వర్గాల సమాచారం.

**జాజు కెరీర్ ట్రాక్ రికార్డ్ ఇదే!**

1992 బ్యాచ్, తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన సంజయ్ జాజు, దాదాపు 13 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు కేంద్ర సర్వీసుల్లో పనిచేశారు. తెలంగాణ కేడర్ అధికారులలో ఇంత ఎక్కువ కాలం కేంద్ర సర్వీసుల్లో పనిచేసిన వారిలో ఆయన ఒకరు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శిగా, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

ప్రస్తుత సీఎస్ పదవీ విరమణకు సరిగ్గా వారం రోజుల ముందు ఆయనను సొంత కేడర్‌కు పంపుతూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ నిన్న ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన నియామకం దాదాపు ఖాయమైంది. “తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థన మేరకు సంజయ్ జాజును ఆయన సొంత కేడర్‌కు తిరిగి పంపేందుకు కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపిందని“ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గా, నాటి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా సమర్థవంతంగా పనిచేశారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన వైపు మొగ్గు చూపడానికి ప్రధాన కారణం కేంద్రంలో ఆయనకున్న విస్తృత అనుభవం, పరిచయాలేనని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు, నిధులు సాధించేందుకు కేంద్ర మంత్రిత్వ శాఖలతో బలమైన సమన్వయం అవసరమని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, రీజినల్ రింగ్ రోడ్, ప్రతిపాదిత బుల్లెట్ రైలు కారిడార్లు, రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టు, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు, ఆర్థిక సహకారం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంలో సంజయ్ జాజుకున్న అనుభవం, అక్కడి పనివిధానంపై ఉన్న అవగాహన తెలంగాణకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి విశ్వసిస్తున్నట్లు సమాచారం.

సీఎస్ పదవి కోసం సీనియర్ అధికారులు జయేష్ రంజన్, వికాస్ రాజ్ వంటి వారి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నప్పటికీ, సుదీర్ఘ సర్వీస్ (2028 మార్చి వరకు), కేంద్రంలో ఉన్న నెట్‌వర్క్‌ను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చివరికి సంజయ్ జాజును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇక, ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ కాలం ఈ నెల 30తో ముగియనుంది. వాస్తవానికి 2025 ఆగస్టులోనే పదవీ విరమణ చేయాల్సి ఉన్నా, ఆయనకు రెండు విడతల్లో మొత్తం 10 నెలల పాటు ప్రభుత్వం పదవీ కాలాన్ని పొడిగించిన విషయం తెలిసిందే.

# మంగళగిరిలో ఏపీఎల్ సందడి...

## ట్రోఫీ ఆవిష్కరించిన రామ్ చరణ్

**మంగళగిరిజూన్24 (రిపబ్లిక్ న్యూస్):**

టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ బుధవారం మంగళగిరిలో సందడి చేశారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) చివరి దశ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఏపీఎల్ ట్రోఫీని, జట్ల జెర్సీలను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ, ఏపీఎల్ యువ క్రికెటర్లకు ఒక గొప్ప అవకాశమని ప్రశంసించారు. రాష్ట్రంలో కొత్త ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి లీగ్‌లు ఎంతో దోహదపడతాయని అన్నారు. టోర్నీలో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రామ్ చరణ్ రాకతో స్టేడియంలో సందడి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమం అనంతరం భీమవరం బుల్స్, క్యాపిటల్ అమరావతి రాయల్స్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచిన క్యాపిటల్ అమరావతి రాయల్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని), ఏసీఏ కార్యదర్శి సానా సతీశ్ (రాజ్యసభ సభ్యుడు), ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు.ఏపీఎల్ లీగ్ దశ మ్యాచ్‌లు జూన్ 27 వరకు జరుగుతాయి. ఆ తర్వాత ప్లేఆఫ్స్ ప్రారంభమై, జూన్ 30న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ప్రస్తుతం 6 మ్యాచ్‌లలో 8 పాయింట్లతో భీమవరం బుల్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

# పవన్‌పై నోరెత్తితే మూయించే శక్తి కూటమికి ఉంది

**చంద్రబాబు తీవ్ర హెచ్చరిక**

**వాళ్లు పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేస్తున్నారు.. ఇక సహించేది లేదు: చంద్రబాబు**

**డిప్యూటీ సీఎం పవన్‌పై గొడ్డలి పార్టీ పనిగట్టుకుని కుట్రలు చేస్తోందని సీఎం ఆరోపణ**

**ప్రతి ఘటనకూ కులం రంగు పులిమి విషం చిమ్ముతున్నారని విమర్శ**

**తిరుమల లడ్డూ ప్రసాదంపై గత ప్రభుత్వంలో ఘాతుకాలు జరిగాయన్న సీఎం**

**గొడ్డలి పార్టీ నేత కుట్రలు బయటపడ్డాయని, ఇప్పుడు దండాలు పెట్టినా లాభం లేదన్న చంద్రబాబు**




**తుగ్గలి/జొన్నగిరి, జూన్24 (రిపబ్లిక్ న్యూస్):**

డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని ‘గొడ్డలి పార్టీ‘ పనిగట్టుకుని కుట్రలు పన్నుతోందని, ఆయనపై అనవసరంగా నోరు పారేసుకుంటే సహించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు. బుధవారం కర్నూలు జిల్లా జొన్నగిరిలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, “డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై గొడ్డలి పార్టీ లేనిపోని దుష్ప్రచారం చేస్తోంది. పవన్‌ను టార్గెట్ చేసుకుని కుట్రలు పన్నుతున్నారు. ఆయనపై అనవసరంగా నోరు పారేసుకుంటున్నారు. మళ్లీ నోరెత్తకుండా ఇలాంటి వాళ్ల నోరు మూయించే శక్తి మాకుంది“ అని హెచ్చరించారు.

విజయవాడ సాయికృష్ణ అదృశ్యం వంటి ఘటనలకు కులాన్ని ఆపాదిస్తూ విషం చిమ్ముతున్నారని, కన్నార్పకుండా అబద్ధాలు చెప్పడంలో గొడ్డలి పార్టీ నాయకుడు దిట్ట అని విమర్శించారు. ప్రతి ఘటనకూ కులం రంగు పూసి రెచ్చగొట్టడం, తప్పులు చేసి ప్రజలను మభ్యపెట్టడం వారికి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు.

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో గత ప్రభుత్వ పాలకమండలి ఘాతుకాలకు పాల్పడిందని చంద్రబాబు ఆరోపించారు. “తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేలా కల్తీ నెయ్యిని గత ప్రభుత్వంలోని పాలకమండలి వాడింది. లడ్డూ ప్రసాదం విషయంలో గొడ్డలి పార్టీ పాలనలో చేసిన ఘాతుకాలు ఇప్పుడు బయటపడ్డాయి“ అని తెలిపారు.

ఆ కుట్రలన్నీ బయటపడటంతోనే ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టేందుకు గొడ్డలి పార్టీ నాయకుడు దేవాలయాల చుట్టూ తిరుగుతున్నాడని, ఎన్ని దండాలు పెట్టినా ఇక లాభం లేదని ఎద్దేవా చేశారు. “గొడ్డలి పార్టీ నాయకుడు ఆచరించే మతాన్ని మేమంతా గౌరవిస్తున్నాం. కానీ వాళ్లు దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. దాన్ని చూస్తూ ఊరుకోం“ అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లకు గొడ్డలి పార్టీ అండ!**

రాజకీయ ముసుగులో గొడ్డలి పార్టీ (ప్రతిపక్ష పార్టీ) గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లకు అండగా నిలుస్తోందని, యువతను చెడు మార్గం పట్టించి బలి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా విమర్శించారు. జొన్నగిరిలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... గొడ్డలి పార్టీకి విధ్వంసమే విజన్ అని, ఫేక్ ప్రచారమే వారి విధానమని, రప్పా రప్పా రాజకీయాలే మేనిఫెస్టో అని ధ్వజమెత్తారు.

“బాబాయి మర్డర్ నుంచి మొన్నటి పాస్టర్ రోడ్డు ప్రమాదం వరకు వాళ్లు కుట్రలనే నమ్ముకున్నారు. పోస్టర్లకు జంతు బలులు ఇవ్వటం వారి నైజం. గొడ్డలి పార్టీకి భవిష్యత్తు లేదు“ అని చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలకులు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా, ఇప్పుడు డీఎస్సీపై బురద చల్లుతున్నారని ఆయన ఆరోపించారు.

తాము హామీ ఇవ్వనప్పటికీ 10,800 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీమ్‌లోకి తీసుకొచ్చామని, దీనివల్ల ఒక్కో ఉద్యోగికి రూ.3 కోట్ల వరకు ప్రయోజనం కలుగుతుందని సీఎం వివరించారు. రాయలసీమకు ఏం చేశారో గొడ్డలి పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. “సీమకు నీళ్లిచ్చే విషయంలో వారికి చిత్తశుద్ధి లేదు. కనీసం ప్రాజెక్టు గేట్లు కూడా మరమ్మత్తులు చేయించలేదు. మేం కర్ణాటకతో కలిసి తుంగభద్రకు కొత్త గేట్లు ఏర్పాటు చేశాం“ అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి కోలుకోలేని నష్టం జరిగిందని, వారి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి వాస్తవాలను వెల్లడిస్తూ ఇకపై ప్రోగ్రెస్ రిపోర్టులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# త్వరలో బీసీ రక్షణ చట్టం

**మొదటిపేజీ తరువాయి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కర్నూలు, ఏలూరు, నెల్లూరులో బీసీ భవనాలను మంజూరు చేశాం.ఒక్కో బీసీ భవనాన్ని రూ. రూ.7 కోట్లతో నిర్మిస్తున్నట్లు మంత్రి సవిత చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా రూ.10 కోట్లతో 48 బీసీ కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 2 ఏళ్లలో 117.68 లక్షల మంది బీసీ లబ్దిదారులకు రూ.32,533.68 కోట్లు అందజేసినట్లు తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2024–26 మధ్య 29,16,610 లక్షల బీసీ లబ్ధిదారులకు రూ.25,021.88 కోట్లు, దీపం -2 కింద 54,10,116 లక్షలకు బీసీ లబ్ధిదారులకు రూ.1,864.77 కోట్లు, ఫీజు రియింబర్స్ మెంట్ కింద 2025–26లో 1,17,034 లక్షల మంది బీసీ విద్యార్థులకు రూ.911.51 కోట్లు అందజేసినట్లు పేర్కొన్నారు.

తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున 30,38,564 లక్షల మంది బీసీ విద్యార్థులకు రూ.3950.13 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో పథకంలో భాగంగా ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున 1,61,538 మంది ఆటో డ్రైవర్లకు రూ.242.31 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులుగా రూ.0.72 కోట్లను 558 మంది బీసీ విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు.

సామాజిక వర్గీయులకు కేంద్ర ప్రభుత్వ సూచనతో సీఎం చంద్రబాబు 10 శాతం రిజర్వేషన్లు కల్పించారు. వాటిలో కాపులకు 5 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు.. ఆ రిజర్వేషన్లను జగన్ రద్దు చేశారని గుర్తు చేసారు. 2014–19లో కాపు సామాజికవర్గ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం జిల్లా స్థాయిలో 13 కాపు భవనాలు, 487 మినీ కాపు భవనాల నిర్మాణానికి సీఎం చంద్రబాబు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. తరవాత వచ్చి జగన్ ప్రభుత్వంలో 13 జిల్లా స్థాయి కాపు భవనాల్లో 9 కాపు భవనాలను రద్దు చేశారని అన్నారు. 487 మినీ కాపు భవనాలకు గాను 421 మినీ కాపు భవనాలు రద్దు చేశారని చెప్పారు. ప్రస్తుతం 40 కాపు భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. వాటి నిర్మాణల పూర్తిచేయడానికి రూ.30 కోట్లకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. నా బీసీలు అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రంలో వెనుబడిన కులాలను ఉక్కుపాదంతో అణిచివేశారని మంత్రి సవిత అన్నారు. బీసీలు టీడీపీ పక్షమేనని జగన్ భావన అని అందుకే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వారిని అణగదొక్కడం ప్రారంభించారని పేర్కొన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారని, బీ స ీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించకుండా, స్వయం ఉపాధి రుణాలు నిలిపేశారని, ఆదరణ పథకాలను రద్దు చేశారని గుర్తు చేసారు. పల్నాడు జిల్లాలో తోట చంద్రయ్య, బాపట్లలో అమర్నాథ్ గౌడ్ వంటి పలువురు బీసీలను దారుణంగా హత్య చేయడమే కాకుండా, బీసీలపై అక్రమ కేసులు బనాయించారని, ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రతో పాటు తనపైనా, సామాన్య బీసీ కార్యకర్తలపైనా అక్రమ కేసులు బనాయించారని మంత్రి సవిత పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రత్యేక కార్యక్రమంలో బిఎల్ఓ తో కలిసి పాల్గొని, ప్రజలకు అవగాహన కల్పించిన సోషల్ వర్కర్ నవీన్ కుమార్ గౌడ్



**పాములపాడు జూన్ 24 రిపబ్లిక్ న్యూస్:-**పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో సోషల్ వర్కర్ నవీన్ కుమార్ గౌడ్ ప్రభుత్వ బూత్ లెవల్ అధికారి (బి ఎల్ ఓ) ఇక్బాల్ తో కలిసి పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ ఎస్ఐఆర్ విధానంపై, ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ, ఓటర్ ను చైతన్య పరచడం జరిగింది. ఈ సందర్భంగా సోషల్ వర్కర్ నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ఫారాలు ఏ విధంగా పూర్తి చేయాలని అందరికీ అవగాహన కల్పించారు. ఓటర్ల ఎస్ఐఆర్ ఫారాలు కూడా పూరించి ఇవ్వడం జరిగింది. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. అలాగే ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని, ప్రజాస్వామ్యం బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధుకృష్ణ, బాదర్లు,గోపాల కృష్ణయ్య , ఓటర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి గురించి మాట్లాడుకుందాం రండి

# కానీ మా ఇన్చార్జ్ గురించి విమర్శిస్తే సహించేదే లేదు

### సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, కన్వీనర్ కొండా పురుషోత్తం

**చిప్పగిరి, జూన్, 24,( రిపబ్లిక్ న్యూస్)**
అభివృద్ధి గురించి మాట్లాడుకుందాం రండి కానీ మా ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి గురించి అవగాహన లేకుండా విమర్శిస్తే సహించేది లేదని సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు,మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, బుధవారం విలేకరులు సమావేశంలో తెలిపారు, మాట్లాడుతూ ఎమ్మెల్యే వీరుపాక్షి గారు బీసీ లకు అంటే ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చింది వైకుంఠం జ్యోతి అని, ప్రతి గ్రామానికి నాలుగు పోస్టులు బీసీ వర్గానికి ఇచ్చింది అని,, క్యాస్ట్ గురించి మాట్లాడుతున్నారు మీరు కానీ క్యాస్ట్ ఫీలింగ్ మా ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి కి లేదని, మీరు ఆలోచించి మాట్లాడాలని, అరికెర గ్రామంలో వైసీపీ సొంత పార్టీ వాళ్లే తిరగబడ్డారని ఏమి చేయాలో తెలియక ఇలాంటి వాక్యాలు చేస్తున్నారని, కుల రాజకీయాలు ఎందుకు మాట్లాడుతున్నావు అరికెర గ్రామంలో బీసీ సామాజిక వర్గము కాదా మీకే తెలియాలని, మిమ్మల్ని ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని మీరు అసెంబ్లీకి వెళ్లి సమస్యలు చెప్పి పరిష్కరించాలని, అసెంబ్లీకి వెళ్లకుంటే ప్రజలను మోసం చేసినట్టే కదా మీరు ఎప్పుడు వెళ్లారని, అందుకే మేము ఛాలెంజ్ చేస్తున్నాము మీరు ఎప్పుడైనా చర్చలకు రావచ్చుని, రెచ్చగొట్టి మాటలు మాట్లాడితే సహించేది లేదని వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ అంటే అభివృద్ధి అని, అభివృద్ధి అంటే వైకుంఠం కుటుంబం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో అశోక్ యాదవ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి యువత ముందుకు రావాలి

### క్లస్టర్ యూనివర్సిటీలో అవగాహన కార్యక్రమం విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించిన పోలీసులు









**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 24)**
డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని మూడో పట్టణ సీఐ శేషయ్య పిలుపునిచ్చారు. కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిరోధక అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితాలపై పడే దుష్ప్రభావాలు, చట్టపరమైన పరిణామాలు, నార్కో టెర్రరిజం ముప్పు గురించి వివరించారు. డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండి దేశాభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు.అలాగే మాదకద్రవ్యాల నియంత్రణ కోసం అమలులో ఉన్న ఎన్‌డీపీఎస్ చట్టం–1985 (ఎన్డిపిఎస్ చట్టం–1985), ఈగల్ విభాగం చేపడుతున్న ప్రత్యేక ఆపరేషన్లు, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు ఏర్పాటు చేసిన ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 వినియోగంపై అవగాహన కల్పించారు.
కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ ఇన్‌చార్జ్ డాక్టర్ అక్తార్ భాను, ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలిషా, కానిస్టేబుల్ మాసూమ్ వలి, స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ కోఆర్డినేటర్ శివశంకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### పారిశుద్ధ్య కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలి -సమస్యల పరిష్కారం కోసం జూలై 7న "చలో విజయవాడ"




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 24)**
మున్సిపల్ కార్మికులు కనీస వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి సమాన పనికి సమాన వేతనం అమలు చేసి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు డిమాండ్ చేశారు.
కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. మునెప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. లెనిన్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులపై తీవ్ర శ్రమదోపిడీ జరుగుతోందని ఆరోపించారు.
డైలీ వేజ్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని న్యాయస్థానాలు సూచించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించి ఉచిత గృహ నిర్మాణ సదుపాయం కల్పించాలని, తక్కువ వేతనాల కారణంగా అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు. కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ రెండేళ్లు గడిచినా అమలు కాలేదని విమర్శించారు.
12వ పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పారిశుద్ధ్య పనులను మూడో వ్యక్తికి (థర్డ్ పార్టీ) అప్పగించే విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విధానం వల్ల ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు.

**సబ్బులు, నూనెలు లేక అనారోగ్యానికి గురవుతున్న కార్మికులు**
రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు విధులు ముగిసిన అనంతరం పరిశుభ్రత కోసం అందించాల్సిన సబ్బులు, నూనెలు రెండేళ్లుగా సరఫరా చేయడం లేదని ఆరోపించారు. దీనివల్ల అనేక మంది కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారని, కొందరు మరణించారని తెలిపారు. కనీస సౌకర్యాలు కల్పించకుండా కార్మికుల నుండి సమర్థవంతమైన సేవలు ఎలా ఆశిస్తారని ప్రశ్నించారు.

**మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలి**
విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో మరణించిన మున్సిపల్ కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన లేదా మరణించిన ఉద్యోగుల స్థానాల్లో కొత్త నియామకాలు చేపట్టకపోవడంతో పని భారం పెరుగుతోందన్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల విస్తీర్ణం మరియు జనాభా పెరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేరకు కొత్త నియామకాలు చేపట్టి పని భారం తగ్గించాలని కోరారు.

**సమస్యలు పరిష్కరించకపోతే జూలై 7న "చలో విజయవాడ"**
మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే ఎమ్మెల్యేలు, అధికారులకు వినతిపత్రాలు సమర్పించామని, అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే జూలై 7న వేలాది మంది కార్మికులతో "చలో విజయవాడ" కార్యక్రమాన్ని నిర్వహిస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులగం మద్దిలేటి, సీనియర్ నాయకులు ఎన్. మనోర్ మాణిక్యం, కె. అజయ్ బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఓబి నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, జిల్లా నాయకులు భీమరాజు బాబులాలు, మాణిక్యం, అయ్యరాజు, స్వాములు, సయ్యద్ భాష, జి. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకలో వధూవరులను ఆశీర్వదించిన సాయి వికాస్ రెడ్డి.

**రైల్వే కోడూరు జూన్ 24 రిపబ్లిక్ న్యూస్.**
రాజంపేట పట్టణ పరిధిలోని ఎస్ ఏ -1 కళ్యాణమంటపములో జరిగిన వివాహ వేడుకకు కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి తనయుడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొని, పుల్లంపేట మండలం జాగువారి పల్లి వాస్తవ్యులు మోహన కృష్ణారెడ్డి, రోహిణి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం
పుల్లంపేట మండలం వత్తులూరు మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు రామసుబ్బమ్మల స్వగృహం లో జరిగిన వేడుకకు హాజరై పావని సునీల్ కుమార్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఆయనతోపాటు పలువురు యువ నాయకులు కార్యకర్తలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.





# నూతన వధువరులను ఆశీర్వదించిన కొరముట్ల.





**రైల్వే కోడూరు జూన్ 24 రిపబ్లిక్ న్యూస్.** ఓబులవారిపల్లి మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సంఘ సేవకుడు సుధాకర్ యాదవ్ కుమార్తె మౌనిక వివాహానికి, రైల్వే కోడూరు వైఎస్ఆర్సిపి మాజీ శాసనసభ్యులు అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, ధనలక్ష్మిపురం కేజీకే కళ్యాణ మండపం లో జరిగిన వివాహానికి కొరముట్ల శ్రీనివాసులు ప్రత్యేక ఆహ్వానితులుగా వధూవరులను దీవించారు, ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి ఏపీమండల కన్వీనర్ మాజీ టూరిజం శాఖ డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు దుర్గా నాగేంద్ర, ముప్పాళ్ళ హేమన వర్మ, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# సుందరీకరణకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

### గోడలపై పోస్టర్లు, బ్యానర్లతో నగర అందం

### పాడుచేస్తే భారీ జరిమానాలు -కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 24)**
నగర సుందరీకరణను పాడు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో గోడలపై అతికించిన పోస్టర్లను తొలగింపజేసిన ఆయన, గాయత్రి ఎస్టేట్, బుధరపేట ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన కూడళ్లు, డివైడర్లు, స్తంభాలు, గోడలపై రాజకీయ పార్టీలు, మత సంస్థలు, ప్రైవేటు సంస్థలు, సినిమా ప్రచార పోస్టర్లు, బ్యానర్లు అతికించడం వల్ల ప్రజాధనంతో చేపట్టిన సుందరీకరణ పనులు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నగర అందాన్ని కాపాడడంలో ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి చట్టవిరుద్ధ చర్యలను అడ్డుకోవాలని కోరారు.ట్రాఫిక్ సిగ్నల్స్, సీసీ కెమెరాల వద్ద బ్యానర్లు అడ్డుగా ఉండటం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడమే కాకుండా ప్రమాదాల సమయంలో అవసరమైన దృశ్యాలు రికార్డు కాకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.నగర సుందరీకరణను పరిరక్షించడం ప్రతి సంస్థ, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న కమిషనర్, మున్సిపల్ కౌన్సిల్ సి.ఆర్. నెం.78 నిబంధనలను ఉల్లంఘించి పోస్టర్లు, బ్యానర్లు అతికించే వారిపై భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు.



**రైల్వే కోడూరు జూన్ 24 రిపబ్లిక్ న్యూస్.**
ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ఈసదస్సులో వ్యవసాయ అధికారులు వివరించారు, ఓబులవారిపల్లి మండలం లో వ్యవసాయ శాఖ అధికారి మల్లిక ఆధ్వర్యంలోబొమ్మవరం గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి వివరిస్తూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు నమోదు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులు రైతులకు వివరించారు, టీ ఐ సి ఆర్ పి ఉషారాణి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఉపయోగాలు ప్రయోజనాలు రైతులకు తెలియజేశారు, రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే షీట్ బాల్ తయారీ, వినియోగంపై అవగాహన కల్పించారు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న వివిధ రకాల విత్తనాల గురించి వివరించారు, ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 32 రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సబ్సిడీతో రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు తెలియజేశారు, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించి అధిక లాభాలు పొందాలని వారు సూచించారు, కార్యక్రమంలో స్థానిక రైతులు ఉమ్మల రాజు శంకర్ రాజు అమ్మరాజు ఉషారాణి తదితరులు రైతులు పాల్గొని ప్రకృతి వ్యవసాయంలో వారికున్న అనుమానాలను వ్యవసాయ అధికారుల ద్వారా నివృత్తి చేసుకున్నాడు

# ఏపీలో సువర్ణ అధ్యాయం










**మొదటిపేజీ తరువాయి**

మైనింగ్ జరిగే ప్రాంతంలో భారీ వాహనాలు నడిపేలా సిమ్యులేటర్ యంత్రాలపై మహిళలకు, యువతకు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని సీఎం సందర్శించారు. రూ.405 కోట్ల పెట్టుబడితో జొన్నగిరిలో జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు బంగారాన్ని మైనింగ్ చేసి, ప్రాసెస్ చేసి విక్రయించనున్నారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డులో తొలి ఏడాది 400 కేజీలతో మైనింగ్ ప్రారంభించి తదుపరి దశలో 900 కేజీలు, అనంతరం 2 టన్నుల వరకూ బంగారాన్ని ఉత్పత్తి చేసే ప్రాజెక్టును సీఎం ప్రారంభించారు. జియో మైసూర్ – డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు జొన్నగిరిలో తవ్వకాలు జరిపి ముడి ఖనిజం నుంచి బంగారం ఉత్పత్తి చేసే ప్రక్రియను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. ఉత్పత్తి యూనిట్లోని వేర్వేరు విభాగాలను పరిశీలించారు. బంగారు బిస్కట్లు సహా వివిధ రూపాల్లోని తుది ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మైనింగ్ నుంచి తుది ఉత్పత్తి వరకూ జరిగే ప్రక్రియలను జియో మైసూర్ సంస్థ చైర్మన్ ప్రభాకరన్, ఎండీ నవీన్ లాల్ చంద్ర సీఎం చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం మొదలైంది. ఈ సువర్ణ అధ్యాయానికి రతనాల సీమ రాయలసీమ కేంద్రమైంది. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును లాంఛ్ చేయడం శుభపరిణామం. విస్తరణ యూనిట్ కు శంకుస్థాపన చేసుకున్నాం. ఈ ప్రాజెక్ట్ చేపట్టిన సంస్థల యాజమాన్యాలకు, ఉద్యోగులకు, కార్మికులకు అభినందనలు. జొన్నగిరి ఘనత నేటిది కాదు. ఈ ప్రాంతానికి ఎంతో చరిత్ర ఉంది. ఈ ప్రాంతాన్ని సువర్ణగిరి అని పిలిచేవారు. అశోకుడి కాలంలో ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ఉన్న సువర్ణగిరే ఈనాటి జొన్నగిరి. వందల సంవత్సరాల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. ఇక్కడకు దగ్గరలో లభించిన అశోకుడి ఎర్రగుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చెబుతున్నాయి. రాయలసీమ అంటేనే రతనాల సీమ. శ్రీకృష్ణదేవరాయుల కాలంలో సీమలో రత్నాలు రాసులుగా పోసి అమ్మేవారు. ప్రపంచానికి కోహినూర్ వజ్రాన్ని అందించిన ఘనత మన రాష్ట్రానిదే. కాలక్రమేణా రాయలసీమ ఎడారిగా మారే పరిస్థితులు తలెత్తాయి. ప్రాజెక్టులు పూర్తి చేసి, సాగునీరు ఇచ్చి సీమకు మళ్లీ జీవం పోశాం. గోల్డ్ మైనింగ్ తో సీమకు పూర్వ వైభవం వస్తుంది. ఈ ప్రాంతానికి జొన్నగిరి బదులు స్వర్ణగిరి అని పేరు పెట్టుకుందాం. 2047కు దేశాన్ని వికసిత్ భారత్ గా తయారు చేయాలన్నది ప్రధాని మోదీ కల. మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తయారు చేయాలన్నది నా ఆశయం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఏపీ అంటే రత్నగర్భ**

"ఇక్కడ గోల్డ్ మైన్ వచ్చింది. ఇక్కడి ప్రజల జీవితాలు స్వర్ణమయం కావాలి, ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని స్వర్ణగిరి మోడల్ విలేజ్ గా అభివృద్ధి చేస్తారు. రాయలసీమను రతనాల సీమగా తయారు చేస్తామని చెప్పిన మాటను నెరవేర్చుకుంటున్నాం. స్వర్ణగిరి గ్రామం నుంచే ఈ ప్రణాళిక ప్రారంభం అయ్యింది. ఇక దేశమంతా స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్ గురించే మాట్లాడుతుంది. దేశం ఇప్పుడు 800 కిలోల బంగారాన్ని దిగుమతి చేసుకుంటోంది. చమురు తర్వాత ఇదే అతిపెద్ద దిగుమతి. బంగారం అంటే మనందరికీ ఎంతో మమకారం. బంగారం ఉంటే మనకు గౌరవంగా భావిస్తాం. తొలి ఏడాది 400 కిలోలు నుంచి ప్రారంభించి 50 మెట్రిక్ టన్నుల బంగారం ఉత్పత్తికి చేరుకుంటాం. ఏటా ఉత్పత్తి అయ్యే బంగారంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకునే మొత్తంలో కొంత మేరైనా తగ్గుతుంది. దీంతో విదేశీ మారక నిల్వల్ని కొంత కాపాడుకోవచ్చు. స్థానిక యువతకు కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కూడా వస్తాయి. ఈ గోల్డ్ మైన్ ప్రాజెక్ట్ ఈ ప్రాంత అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజిన్ అవుతుంది. బంగారం ఎక్కడికో తరలించి ఆభరణాలు తయారు చేసే బదులు ఇక్కడే ఓ జ్యుయలరీ పార్కు కూడా ఏర్పాటు చేస్తాం. ఈ పరిశ్రమకు అనుమతులు, భద్రత కూడా కల్పిస్తాం. స్వర్ణగిరి నుంచి ఎయిర్ పోర్టుకు హెలికాప్టర్ ద్వారా బంగారం తరలించే ప్రాజెక్టు చేపడతాం. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ మాత్రమే కాదు...ఆంధ్రప్రదేశ్ అంటే రత్నగర్భ. మన రాష్ట్రంలో పండని పంటలు లేవు దొరకని ఖనిజాలు లేవు. మంగంపేట బెరైటీస్, కడప లైమ్ స్టోన్, యురేనియం, విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ ఉంది. చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్, కుప్పంలో గ్రీన్ గ్రానైట్, శ్రీకాకుళంలో బ్లూ గ్రానైట్. గూడూరు మైకా, నెల్లూరు సిలికా, ఉత్తరాంధ్ర తీరంలో బీచ్ శాండ్. అనంతపురం, కడపలో ఐరన్ ఓర్.... కేజీ బేసిన్ లో గ్యాస్, పెట్రోల్ లభ్యమవుతాయి. ఈ వనరులను సద్వినియోగం చేసుకునేలా వాల్యూ ఎడిషన్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. సిమెంటు, స్టీల్ పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయి. ఈ గనులు, వచ్చే పరిశ్రమలతో ఇక్కడి యువతకు ఇక్కడే ఉపాధి కల్పిస్తాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఏపీ ఓ మోడల్. గత పాలకులు అక్రమ సంపాదన కోసం పరిశ్రమల్ని బయటకు తరిమేశారు. కేవలం ఎన్డీఏ ప్రభుత్వ బ్రాండ్ తోనే పారిశ్రామిక వేత్తలు ఏపీకి క్యూ కడుతున్నారు. సీమలో ప్రతి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నాం. స్పేస్, ఏరో స్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, స్టీల్, సిమెంట్, క్లీన్ ఎనర్జీ రంగాల్లో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. కర్నూలు జిల్లాలో దేశంలో అతిపెద్ద డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌ను అభివృద్ధి చేస్తున్నాం. కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను తీసుకువస్తాం. అనంతపురంలో నాడు కియా తెచ్చాం. నేడు 5వ జనరేషన్ ఫైటర్ జెట్ల ప్రాజెక్టు తెచ్చాం. 2028 ఉత్పత్తి లక్ష్యంగా కడప జిల్లాలో జూలై 3న రాయలసీమ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేస్తున్నాం. కొప్పర్తి ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధి చేస్తున్నాం. తిరుపతిలో రాయల్ ఎన్ ఫీల్డ్ పరిశ్రమ తీసుకువచ్చాం. నేను రాయలసీమ బిడ్డను. రాయలసీమను రతనాల సీమగా చేస్తాం. స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్ నుంచి కొత్త చరిత్ర మొదలైంది... ఇక స్వర్ణ మయమే. అంతా కలిసి స్వర్ణాంధ్ర విజన్ 2047 కలను నిజం చేసుకుందాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**సీమకు సాగునీరిచ్చాం**

"రాయలసీమకు నీరిచ్చి ముఖ చిత్రాన్ని మార్చింది కూడా మా ప్రభుత్వమే. కేవలం రెండేళ్లలో సీమలో సాగునీటి ప్రాజెక్టులకు ఏకంగా రూ.12,484 కోట్లు ఖర్చు చేశాం. తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా, హెచ్ సి ఎల్, ఎల్ ఎల్ సి, కేసి కెనాల్, ఎస్ ఆర్ బి సి గిన వంటి ప్రాజెక్టులను పూర్తి చేసి సీమ గతిని మార్చాం. రాయలసీమను పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్లతో హార్టికల్చర్ హబ్ గా చేసే ప్రణాళికలు రూపొందించాం. హంద్రీ నీవా కాలువల వెడల్పు పూర్తి చేసి రిజర్వాయర్లు, చెరువులు నింపాం. తిరుపతి, శ్రీశైలం, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతను కాపాడుతున్నాం. టెంపుల్ టూరిజంతో పాటు... గండికోట వంటి ప్రాంతాలను ప్రసిద్ధ పర్యాటక కేంద్రాలుగా చేస్తున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి కేంద్ర సాయంతో ఆక్సిజన్ ఇచ్చి... వ్యవస్థలను గాడిన పెడుతున్నాం. ఏపీని అగ్రస్థానంలో నిలపాలన్న సంకల్పంతోనే కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున డబ్బులు వేశాం. ప్రతీ నెలా మొదటి తారీఖున పేదలకు, వృద్ధులకు పెన్షన్ అందిస్తున్నాం. వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద పిల్లలందరికీ నిధులు జమ చేస్తాం. హామీ ఇవ్వక పోయినా 10,800 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీంకు తీసుకువచ్చాం. ఈ నిర్ణయం వల్ల ఒక్కోక్కరికీ గరిష్టంగా రూ.3 కోట్ల వరకూ ప్రయోజనం కలుగుతుంది. ప్రభుత్వానికి భారమైనా... ఉద్యోగులకు మేలు చేయాలనే భావనతో ఈ నిర్ణయాలు తీసుకున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.




**మన బంగారం... మన వ్యాపారులకే**

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా జొన్నగిరిలో ఉత్పత్తి చేసిన బంగారంతో చేసిన ఏపీ మ్యాప్ ను జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి బహుకరించాయి. ఈ జ్ఞాపికను సీఎం చంద్రబాబు అందుకున్నారు. బంగారంతో తయారు చేసిన ఈ జ్ఞాపికను అమరావతిలో ఏర్పాటు చేయబోయే మ్యూజియంలో ప్రతిష్టిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ నుంచి ఉత్పత్తి అయిన బంగారాన్ని రాష్ట్రంలోని జ్యువలరీ కంపెనీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారు. ఏపీలో ఉత్పత్తి అయిన బంగారం రాష్ట్రంలోని వ్యాపారులకే విక్రయిస్తామని జియో మైసూర్ సంస్థ ప్రకటించింది. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కలిగేలా ఇక్కడే విక్రయాలు చేస్తామని ఈ సంస్థ స్పష్టం చేసింది. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్ లో ఉత్పత్తి అయిన బంగారాన్ని వాసవీ జ్యూయలర్స్, సాయి సంతోష్ జ్యుయలర్స్, మధుమూర్తి జ్యుయలర్స్ , ఎమరాల్డ్ జ్యుయలర్స్ వంటి సంస్థలకు సీఎం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.







## జోగిపేట బస్ స్టాండ్ లో బాత్రూంలు
# శుభ్రం చేసే నాధులే లేరా






**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 24( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ మండలం జోగిపేట బస్టాండ్ సమీపంలో ఉన్న టాయిలెట్ బాత్రూంలు నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే దుర్వాసన రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు జోగిపేట నుండి సంగారెడ్డి నారాయణఖేడ్ వట్టిపల్లి పుల్కల్ మెదక్ ప్రాంతాలకు నిత్యం అధిక సంఖ్యలో ప్రజలు ప్రయాణం కొనసాగిస్తున్నప్పటికీ బస్సులు బస్ స్టాప్ లో ఆగిన సమయంలో మూత్రవిసర్జన చేసుకునే సమయంలో బస్టాండ్ లో ఉన్న మూత్రశాలలు సరిగ్గా శుభ్రం చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఉన్నారు వెంటనే అధికారులు స్పందించి రోజు టాయిలెట్ బాత్రూం లో శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని వేడుకుంటున్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రముఖ జర్నలిస్టులు



**శేరిలింగంపల్లి ప్రతినిధి జూన్ 24( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మియాపూర్ మక్త ప్రాంతంలోని హెచ్ఎంటీ స్వర్ణపురి కమ్యూనిటీ హాల్‌లో కొల్లూరు భారతి,కొల్లూరు కుమార్ దంపతుల ప్రథమ పుత్రుడు జగన్ వివాహం అంకెనపల్లి లక్ష్మీ-వెంకటేష్ దంపతుల కనిష్ఠ పుత్రిక లితిక్ష శ్వేత.తో బుధవారం ఘనంగా జరిగింది. వేదమంత్రోచ్ఛారణల మధ్య పెద్దల సమక్షంలో నిర్వహించిన ఈ వివాహ వేడుకలో బంధుమిత్రులు, ఆత్మీయులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అతిథులకు భోజన విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బి.కృష్ణ, రవీందర్ రెడ్డి, అశోక్,కర్ర బాబు,రంగారెడ్డి, తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు విచ్చేసిన అతిథులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## యూరియా యాప్ ను తొలగించాలని రైతుల రాస్తారోకో



**నాగిరెడ్డిపేట మండలం ప్రతినిధి జూన్ 24( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
నాగిరెడ్డి పేట మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో బుధవారం రోజున యూరియా యాప్ నిలిపివేయాలని గ్రామ రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు . రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు పెద్ద ఎత్తున వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి . ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... జురియా యాప్ వల్ల తీవ్ర ఇబ్బంది ఎదురవుతున్నాయని అలాగే యూరియా అందక రైతులు ఇబ్బందిగా ఫాలో అవుతున్నారని వాపోయారు . గ్రామంలో అత్యధికంగా చిన్నకార రైతులు నిరక్షరాస్యులు ఉన్నారని తమకు ఎలాంటి స్మార్ట్ ఫోన్లు లేవని మా దగ్గర కేవలం కీప్యాడ్ ఫోన్లు మాత్రం ఉన్నాయని యూరియా యాప్ వాడడం ఎలాగో తెలియని పరిస్థితిలో ఉన్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు . తమకు యూరియా యొక్క కాకుండా పాత విధానాల్లోని యూరియా హత్య చేయాలని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా రాస్తారోకోలో సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు . ఈ సందర్భంగా వాహనదారులకు తీవ్రంగా ఇబ్బందులు ఏర్పడటం జరిగింది . సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ స్పందించి తమ సిబ్బందితో రాస్తారోకో వద్దకు వచ్చి రైతులతో మాట్లాడి సంఘటన విషయాన్ని ఉన్నతాధికారులతో తెలియజేస్తామని ధర్నా విరమింప చేశారు . ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ , ఉప సర్పంచ్ , రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## మెదక్ జిల్లాలో విద్య సౌకర్యాలను మెరుగు పరచాలి
### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 24( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా లో విద్య సౌకర్యాలు మరింత మెరుగు పడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులు ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి జిల్లా విద్య అధికారి రాజు, మండల విద్య అధికారులు,స్పెషల్ ఆఫీసర్లు, విద్య అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా అవకాశాలు మెరుగు కోసం ప్రత్యేక అధికారులను నియమించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లా లో విద్య సౌకర్యాలు మరింత మెరుగు పరచడం కోసం ప్రత్యేక అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాల , కేజీబీవీ, మోడల్ స్కూల్, యు ఆర్ ఎస్ పాఠశాలల్లో, పెండింగ్ పనులు, మౌలిక వసతుల కోసం నిరంతరం పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించి జిల్లాలో నాణ్యత గల విద్యను అందించడం కోసం పాటుపడాలన్నారు. ప్రత్యేక అధికారులు ఇచ్చిన నివేదికల ప్రకారం సమస్యలు ఉన్న ప్రభుత్వం విద్య సంస్థలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు ఏళ్ల తర్వాత పల్వట్లలో మళ్లీ మోగిన బడి గంట
### సర్పంచ్ రాణి మైపాల్ రెడ్డి చొరవతో ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం



**ఆందోల్ ప్రతినిధి జూన్ 24( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
వట్‌పల్లి మండలంలోని పల్వట్ల గ్రామంలో గత ఆరు సంవత్సరాలుగా మూతపడిన ప్రాథమిక పాఠశాల నేడు తిరిగి ప్రారంభమైంది. గ్రామంలోని పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్య అందుబాటులో లేకపోవడంతో పలువురు విద్యార్థులు చదువుకు దూరమవుతుండగా, మరికొందరు గ్రామంలోనే కాలక్షేపం చేస్తూ ఉండేవారు. ఈ పరిస్థితిని గమనించిన నూతన గ్రామ సర్పంచ్ రాణి మైపాల్ రెడ్డి గ్రామంలో తప్పనిసరిగా పాఠశాలను పునఃప్రారంభించాలని ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించారు. ఆమె కృషికి స్పందించిన విద్యాశాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకొని పాఠశాల పునఃప్రారంభానికి మార్గం సుగమం చేశారు.
ఈ సందర్భంగా మండల విద్యాధికారి రంజిత్ కుమార్, జడ్పీహెచ్ఎస్ మరవెల్లి ప్రధానోపాధ్యాయురాలు మరియు సముదాయ పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శ్రీ సాయి లీల, గ్రామ పెద్దలు, పాఠశాల శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన మండల విద్యాధికారి రంజిత్ కుమార్, గ్రామ ప్రజలు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. పాఠశాల మళ్లీ మూతపడకుండా గ్రామస్థులందరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రధానోపాధ్యాయురాలు శ్రీ సాయి లీల సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు న్యాలకంటి శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,వాసిమ్ ఖాన్, రాజు, పండరి,మరియు రిటైర్డ్ ఉపాధ్యాయులు, ప్రస్తుత ఉపాధ్యాయులు టి. నర్సింలు, సీఆర్‌పీలు, సంగమేశ్వర్, గోపి సింగ్, గ్రామ యువకులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యల్లటూరు శ్రీనివాసరాజు సమక్షంలో జనసేన పార్టీలో కి చేరికలు.














**రైల్వే కోడూరు జూన్ 24 రిపబ్లిక్ న్యూస్.**
రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి యల్లటూరు శ్రీనివాసరాజు సమక్షంలో జనసేన పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి, నందలూరు మండలం మదనమోహనపురం పంచాయతీ పరిధిలోని చింతకాయల పల్లి గ్రామానికి చెందిన పలువురు సీనియర్ రాజకీయ నాయకులు, సీనియర్ జనసేన పార్టీ నాయకుడు తిక్క మల్లికార్జున ఆధ్వర్యంలో జనసేన పార్టీలో బుధవారం చేరారు, ఈ కార్యక్రమం రాజంపేట జనసేన పార్టీ కార్యాలయం యల్లటూరు భవన్లో జరిగిన కార్యక్రమంలో యల్లటూరు శ్రీనివాసరాజు,జనసేన పార్టీలో చేరిన నాయకులను జనసేన పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు, పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం లో జనసేన పార్టీ యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ బలోపేతం అవుతోందని, జనసేన పార్టీ అధినాయకుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపడుతున్న అభివృద్ధి ప్రజాపకర కార్యక్రమాలు, కార్యకర్తల పట్ల నిబద్ధత, కార్యకర్తల రక్షణ తదితర అంశాలు మమ్మల్ని ఆకర్షితులను చేశాయని అందుకే రాష్ట్రంలో ఆయన, నియోజకవర్గంలో శ్రీనివాసరాజు నాయకత్వంలో నడవాలని సంకల్పించుకుని పార్టీలో చేరడం జరిగినదని పార్టీ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తామని శ్రీనివాసరాజు కు హామీ ఇస్తున్నామన్నారు,ఈ సందర్భంగా తిక్క మల్లికార్జున మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేన పార్టీ అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు,
రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న దూరదృష్టి నిర్ణయాలు,
భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న కార్యక్రమాలు,
తమను ఎంతో ఆకర్షించాయని తెలిపారు. అలాగే రాజంపేటలో యల్లటూరు శ్రీనివాస రాజు పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.
గ్రామాల్లో రోడ్లు, కాలువలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నాయకుడిగా ఆయన ఎదుగుతున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తాము జనసేన పార్టీలో చేరామని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో
సుదర్శన్,మదన్మోహన్, కన్నయ్య,గంగయ్య, నారాయణ, నాగరాజు,పెంచలయ్య, వెంకటరమణ,కోటి,కృష్ణయ్య,బండకాల నరేష్, రఫీ, వంశీకృష్ణ, ప్రసన్న కుమార్,నారాయణ, ఆదినారాయణ అలాగే స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాదక్ లు, ఉద్యమి లు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల వసతి గృహంలో
# అపరిశుభ్రంగా బాత్రూంలు

**దర్శనమిస్తున్న అగ్గిపుల్లలు -సిబ్బంది నిర్లక్ష్యానికి వార్డెన్ కారణం**








**ఆందోల్ ప్రతినిధి జూన్ 24 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలంలో గల ఎస్సీ బాలుర వసతి గృహంలో వార్డెన్ నిర్లక్ష్య వైఖరితో వసతి గృహంలో విద్యార్థులు పాఠశాలకు వెళ్లి వచ్చి వసతి గృహంలో ఉండాల్సిన విద్యార్థుల గదులలో అగ్గిపుల్లలు దర్శనం ఇవ్వడం పెద్ద ఆశ్చర్యానికి గురిచేసాయి అదే విధంగా పాఠశాలలు వసతి గృహాలు ఓపెన్ అయి పదిహేను రోజులు గడుస్తున్న వసతి గృహంలో ఉన్న సిబ్బంది కనీసం విద్యార్థులు ఉంటున్న గదులలో దుమ్ము ధూళి ఇప్పటివరకు శుభ్రం చేయకుండా దుమ్ము ధూళితో దర్శనమిస్తున్నాయి అక్కడున్న సిబ్బందికి అడుగుతే మేం శుభ్రం చేశామని సమాధానం ఇస్తున్నారు అదే కాకుండా విద్యార్థులు వసతి గృహంలో ఉన్న బాత్రూంలను చూస్తే విద్యార్థులు బాత్రూం పోవాలా వద్దా అన్న ఆశ్చర్యాన్ని తలపిస్తున్నాయి విద్యార్థుల వివరణ కోరగా హాస్టల్ కు వార్డెన్ రెండు రోజులకు ఒకసారి మూడు రోజులకు ఒకసారి వస్తూ పోతుంటారు అని విద్యార్థులు చెప్పారు వర్కర్ గంగమ్మ కామాటి నవీన్ వంటమనిషి సాయమ్మ వాచ్మెన్ సాయిలు వసతి గృహంలో వీరు చెప్పిందే మాట అన్నట్టుగా అక్కడ పరిస్థితులను చూస్తే అర్థమవుతుంది ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుంటూ విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో వాళ్ళ మొండి వైఖరి దానికి తోడుగా వార్డెన్ సహకరించడం ఎంతవరకు సమంజసమో అంతుచిక్కడం లేదు వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు స్పందించి మరి ఏ వసతి గృహంలో ఇలా జరగకుండా ఉండాలంటే వెంటనే హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేసి వాచ్మెన్ సిబ్బందిని వారిపై తగు చర్యలు తీసుకొని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించే దిశగా అధికారులు స్పందిస్తారని స్థానిక ప్రజల డిమాండ్

# అయోధ్య రామయ్యా..ఏమిటీ నిధుల దారిమళ్లింపు గోల !

**జూన్24 (రిపబ్లిక్ న్యూస్):**
అందరి బంధువయ్యా...అయోధ్య రామయ్యా అంటూ పాడుకునే హిందువులకు అయోధ్య అన్నా, రాముడన్నా విడదీయరాని బంధం ఉంది. ఎవరికి వారు అయోధ్య రాముడు తమవాడని భావిస్తారు. అందుకే అయోధ్య ఆలయ నిర్మాణం కోసం ఏళ్లుగా ఎదురు చూశారు. కోట్ల రూపాయలు ఆలయం కోసం విరాళంగా ఇచ్చారు. ఇంతటి పవిత్ర కార్యక్రమం జరిగి, ఆలయ నిర్మాణం పూర్తయిన తరవాత ఇప్పుడు నిధుల దారిమళ్లింపు గోల అందరినీ కలచి వేస్తోంది. నిజంగానే ఇది ఘోరమైన అపచారంగానే భావించాలి. రాముడిని నమ్మి భక్తులు భక్తితో సమర్పించిన కానుకులను కాజేస్తే ఎలా? రాముడి తిరిగొచ్చాడంటూ.. దేశవ్యాప్తంగా జరిగిన సంబరాలను అప్పుడే మరచిపోలేదు.అయోధ్య రామాలయానికి భక్తులు సమర్పించిన విరాళాలు, కానుకల నిర్వహణలో భారీ అక్రమాలు జరిగినట్లు వెల్లడయ్యింది. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం విరాళాల సొమ్ము చోరీకి గురైనట్లు బలమైన ఆధారాలను కనుగొంది. దీనికి సంబంధించిన ప్రాథమిక నివేదికను త్వరలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు సిట్ సమర్పించనుంది. కొన్ని రోజులుగా అయోధ్యలో సిట్ బృందం ముమ్మరంగా విచారణ జరిపింది. ఆలయ హుండీల నుంచి సేకరించిన నగదును లెక్కించే సమయంలో సీసీటీవీ ఫుటేజ్‌పై చేతివాటం ప్రదర్శించినట్లు దర్యాప్తులో తేలింది. కొన్ని కీలకమైన సీసీటీవీ దృశ్యాలను కావాలనే డిలీట్ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భక్తులు సమర్పించిన బంగారం, వెండి, వజ్రాభరణాల ను నకిలీ వాటితో మార్చేసారనే ఆరోపణలపై సిట్ లోతుగా విచారించింది. నిర్లక్ష్యంతో పాటు దీని వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందనే దిశగా అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.అయోధ్య రామాలయానికి రోజూ పెరుగు తున్న భక్తుల తాకిడి చూసి.. పులకిస్తున్న మనసులు ఇంకా పూర్తిగా తేరుకోలేదు. ఇంతలోనే మహాపచారం జరిగిపోయిందన్న వార్త కలవరపెడుతోంది. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో సమర్పిస్తున్న విరాళాలు, కానుకలు మాయమయ్యాయన్న ఆరోపణలు అయోధ్యలో కలకలం రేపాయి. మొదట్లో ఇవి ఉట్టి ఆరోపణలే అని భావించిన వారు కూడా..తర్వాత సర్కారు సిట్ దర్యాప్తుకు ఆదేశించడంతో అంతా దిగ్భ్రమకు గురయ్యారు. చివరకు సిట్ ప్రాథమిక విచారణలోఅడుగుడగునా నిర్లక్ష్యం నిజమేనని బయటపడటం.. సీసీ టీవీ ఫుటేజ్‌లో మార్పులు.. అన్నీ కలిసి రామభక్తుల మనోభావాల్ని తీవ్రంగా దెబ్బతీశాయినే చెప్పాలి. ఎంతో భక్తితో, నమ్మకంతో, విశ్వాసంతో రాముడి ఆలయానికి ఉపయోగపడతాయనే ఉద్దేశంతో ఇచ్చిన విరాళాలు కొందరు స్వార్థపరుల చేతిలోకి వెళ్లిపోయాయని, ఆలయ వ్యవహారాలు చూసే ట్రస్టే.. కంచే చేను మేసిన చందంగా వ్యవహరిస్తోందని తెలిసి.. భక్తులు నిర్ఘాంతపోతున్నారు. దీనిపై పెద్దగా ప్రచారం రాకుండా చూస్తున్న తీరు ఇంకా కలచివేస్తోంది. ఐదు వందల సంవత్సరాల తర్వాత రామాలయం కొలువుదీరిందని ఓవైపు భక్తులో సంతోషపడుతుంటే.. మరోవైపు ఆలయంలో జరిగిన నిధుల గోల్‌మాల్ వ్యవహారం హిందువుల మనోభావా లను దెబ్బతీసే వ్యవహారంగానే చూడాలి. మొదట్లో నిధులు



దారిమళ్లాయనే ఆరోపణలు వచ్చినప్పుడు.. వాటిని రాజకీయ ప్రేరేపితంగా కొట్టిపారేసే ప్రయత్నం జరిగింది. కానీ భక్తుల నుంచి అభ్యంతరాలు రావడంతో.. యూపీ సర్కారు సిట్ దర్యాప్తుకు ఆదేశించింది. యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ విషయంలో సీరియస్‌గానే ఉన్నట్లుగా కనిపిస్తోంది. సిట్ దర్యాప్తులో అన్నీ తెలుస్తాయని, కొంచెం ఓపిక పట్టాలని ఆయన చేసిన విజ్ఞప్తిని బట్టి తెలుసుకోవచ్చు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే..వచ్చేయేడు యూపి ఎన్నికలకు ముందు జరిగిన ఈ వ్యవహారం యోగా ప్రభుత్వానికి మచ్చలాంటిదే. మరోవైపు రాముడి పేరు చెప్పి.. పెద్ద మొత్తంలో సొమ్ము స్వాహా చేశారని ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్నాయి. వచ్చే ఏడాది యూపీ ఎన్నికల తరుణంలో..రామాలయంలో నిధుల గోల్‌మాల్ వ్యవహారం..సంచలనం సృష్టిస్తోంది. ఈ భారీ అక్రమాలకు సంబంధించి సిట్ ఇప్పటివరకు ట్రస్ట్ అధికారులు, మేనేజ్‌మెంట్ సిబ్బంది, బ్యాంక్ ఉద్యోగులతో సహా దాదాపు 150 మందిని ప్రశ్నించింది. ట్రస్ట్ కార్యనిర్వాహకుడు అనిల్ మిశ్రా, కన్‌స్ట్రక్షన్ ఎయిడ్ గోపాల్ రావు పాత్రలపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ కూడా ప్రస్తుతం నిఘా నీడలో ఉన్నారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్న ఎస్‌బీఐ, టీసీఎస్‌లకు చెందిన ఆరుగురు ఉద్యోగుల ను కూడా ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో తిన్ను యాదవ్ అనే వ్యక్తితో పాటు కొందరు బ్యాంక్ సిబ్బందిపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యే అవకాశం ఉంది. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో సమర్పించే నగదు, బంగారం, వెండి, ఇతర ఖరీదైన విరాళాలు అక్రమార్కుల భోజ్యం అయినట్టు దర్యాప్తు సంస్థ గుర్తించింది. ముఖ్యంగా ఇంత ప్రతిష్టాత్మకమైన పెద్ద ఆలయ నిర్వహణలో ముఖ్య విభాగాలు నిర్వహించే అధికారులు, ఉద్యోగులకు జవాబుదారీతనం లేకపోవడం, వారిపై పర్యవేక్షణ, నిఘా లోపించడం, సీసీటీవీ ఫుటేజీలు అదృశ్యం కావడం దర్యాప్తు సంస్థను ఆశ్చర్యపరిచింది.ట్రస్ట్‌కు చెందిన కీలక అధికారులు దర్యాప్తు పూర్తయ్యే వరకు అయోధ్య విడిచి వెళ్లకూడదని సిట్ ఆదేశించింది. ఆలయ నిర్వహణలో పారదర్శకత కోసం కాశీ విశ్వనాథ్ ఆలయం తరహాలోనే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమించాలని, ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణను పెంచాలని సిట్ సూచించనుంది. అలాగే విరాళాల లెక్కింపునకు బ్యాంకులు కేవలం రెగ్యులర్ ఉద్యోగులను మాత్రమే నియమించాలని, క్రమం తప్పకుండా ఆడిటింగ్ నిర్వహించాలని నివేదికలో సిఫార్సు చేయనున్నట్లు చెబుతున్నారు. అయోధ్య విరాళాలపై ఏర్పడిన వివాదంపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ స్పందించారు. ప్రజలు 15 రోజులు ఆగాలని కోరారు. నిధుల దుర్వినియోగానికి బాధ్యులు ఎవరైనా, ఎంతటివారైనా వదిలిపెట్టబోమంటూ హామీనిచ్చారు. మొత్తంగా రాముడి పేరు చెప్పి నిర్వాహకులే టోపీ పెట్టడం ఇప్పుడు తీవ్ర చర్చగా మారింది.

# చంద్రబాబు జేబు సంస్థగా పోలీస్ వ్యవస్థ

**సాయికృష్ణ కేసులో సాక్ష్యాలను మాయం చేశారు**

**పోలీసుల తీరుకు నిరసనగా వచ్చేనెల 29న పాదయాత్ర**

**మీడియా సమావేశంలో అంబటి రాంబాబు**





**గుంటూరు,జూన్24 (రిపబ్లిక్ న్యూస్):**
ఏపీలో పోలీసు వ్యవస్థ చంద్రబాబు జేబు సంస్థగా మారిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన ఆరోపణలు చేశారు. సాయికృష్ణ కేసులో సాక్ష్యాలను మాయం చేశారు. ఏ తప్పు చేయకపోయినా తనను అరెస్ట్ చేశారంటూ మండిపడ్డారు. 18 రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉంచారు. వచ్చే నెల 29న వినతి పాదయాత్ర చేస్తా అని అంబటి ప్రకటించారు. అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఒత్తిడితోనే నాపై కేసులు నమోదు చేశారు. నా ఇంటిపై దాడి చేయడమే కాకుండా నాపై అక్రమంగా రెండు కేసులు పెట్టారు. నన్ను జైలులో ఉంచారు. రెండు కేసుల్లో ఏడేళ్ళ లోపు శిక్ష పడే సెక్షన్లే పెట్టారు. ఈ కేసులో ఇద్దరు సీఐలు, ఒక ఎస్‌ఐకి హైకోర్టు.. కోర్టు ధిక్కరణ కింద నోటీసులు ఇచ్చింది. వంశీధర్ అనే సీఐ, మధు అనే ఎస్ఐ ఇల్లీగల్‌గా నన్ను లోపలేశారు. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లుకి హైకోర్టు నోటీస్ ఇచ్చింది. ఈ ముగ్గురు పోలీసులను కేంద్ర మంత్రి పెమ్మసాని పురిగొల్పి నన్ను అరెస్ట్ చేయించారు. డీజీపీ, ఐజీ, ఎస్పీ, డిఎస్పీలకు చెబుతున్నాను. నా ఇంటిపై దాడి చేసిన వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. అందుకే వచ్చే నెల 29వ తేదీన వినతి పాదయాత్ర చేస్తున్నాను. పోలీస్ వ్యవస్థ చంద్రబాబు జేబు సంస్థగా కొనసాగుతుంది. సాయికృష్ణ అంశంపై మేము పోరాడటానికి కారణం వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయనే. కృష్ణలంక పోలీస్ స్టేషన్లో ఏడాది సీసీటీవీ ఫుటేజ్ మాయం చేశారు. ఏడాది నుండి పీఎస్‌లో నేరాలు జరుగుతున్నాయి. ఐజీ రవి ప్రకాష్ ఆధ్వర్యంలోనే సాక్ష్యాధారాలు మాయం చేశారు. సీఐ నాగరాజుతో బేరసారలాడారు. ఏ పోలీస్ పేరు చెప్పవద్దని సీఐ నాగరాజును బతిమలాడారు. ఏ తప్పు చేయకపోయినా నన్ను అరెస్టు చేసి జైలులో వేశారు. కానీ, సీఐ నాగరాజును లాకప్‌లో ఎందుకు వేయలేదు?. పోలీసులు ప్రజలను కాపాడలేరు. సీఎం, హోంమంత్రి విఫలమయ్యారు. పవన్ కల్యాణ్.. నాగరాజును జిందాబాద్ అంటారేంటి ఆయనకు సిగ్గు అనిపించడం లేదా?. పవన్ కల్యాణ్ ఆత్మవిమర్శ చేసుకోవాలి. హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# సాయిబాబా భక్తుల మనోభావాలను గౌరవిస్తాం.

**దుష్ప్రచారాన్ని నమ్మవద్దు : రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**





**అమరావతి,జూన్24 (రిపబ్లిక్ న్యూస్):**
సాయిబాబా ఆలయాల విషయంలో తాను చేసిన వ్యాఖ్యలను కొంతమంది వక్రీకరించి, సాయిబాబా భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేయడం బాధాకరం. నా వ్యాఖ్యల ఉద్దేశాన్ని పూర్తిగా పక్కనబెట్టి కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న దుష్ప్రచారాన్ని నేను ఖండిస్తున్నాను. ముందుగా ఒక విషయం చాలా స్పష్టంగా చెబుతున్నాను. నేను వ్యక్తిగతంగా సాయిబాబా భక్తుడిని. ప్రతిరోజూ ఉదయం నా పూజా మందిరంలో వివిధ దేవతామూర్తులతో పాటు గురుపీఠంపై కొలువై ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించిన తర్వాతే నా దినచర్యను ప్రారంభిస్తాను. సాయిబాబా పట్ల నాకు అత్యంత గౌరవం, భక్తి ఉన్నాయి. నా వ్యాఖ్యల వల్ల ఏ ఒక్క భక్తుని మనోభావాలు దెబ్బతిని ఉంటే, వారిని హృదయపూర్వకంగా మన్నించమని కోరుతున్నాను అన్నారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం గానీ, దేవాదాయ శాఖ గానీ, తిరుమల తిరుపతి దేవస్థానాలు గానీ ఎవరిపైనా వివక్ష చూపడం లేదు. అలాగే ఎవరైనా ఆరాధించే మహనీయులను కించపరచే ఉద్దేశం కూడా తమకు లేదని అన్నారు. సాయిబాబా పట్ల కోట్లాది మంది భక్తులకు అపారమైన విశ్వాసం ఉంది. ఆ విశ్వాసాన్ని మేము పూర్తిగా గౌరవిస్తాము. సాయిబాబా ఆలయాల్లో పూజలు హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా జరుగుతున్నాయన్న విషయం కూడా అందరికీ తెలిసిందే. అయితే టీటీడీ ఆధ్వర్యంలో చేపడుతున్న 5వేల భజన మందిరాలు నిర్మాణ కార్యక్రమానికి ఒక నిర్దిష్ట లక్ష్యం ఉంది. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ, ప్రచారం, గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ హిందూ దేవాలయాల నిర్మాణమే ఆ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి నిధుల విడుదల టీటీడీ రూపొందించిన మార్గదర్శకాలు, శ్రీవాణి ట్రస్టు నిబంధనలు, పరిపాలనా విధానాల ప్రకారమే జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది ఎవరి విశ్వాసాన్ని తక్కువ చేసి చూడడం కాదని, నిధుల కేటాయింపు అనేది పూర్తిగా ట్రస్టు లక్ష్యాలు, నిబంధనలు, పరిపాలనా మార్గదర్శకాల ఆధారంగా జరుగుతున్న ప్రక్రియ మాత్రమే అని స్పష్టం చేసారు.
సాయిబాబా ఆలయాలకు ఈ పథకం కింద నిధులు ఇవ్వకపోవడం అంటే సాయిబాబా స్వామివారిని లేదా ఆయన భక్తులను అవమానించడం కాదని స్పష్టం చేసారు. మన సమాజంలో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, పరమశివుడు, అమ్మవారు, అయ్యప్ప స్వామి, ఆంజనేయస్వామి, సాయిబాబా వంటి అనేక ఆరాధనా రూపాల పట్ల ప్రజలకు అపారమైన విశ్వాసం ఉంది. ప్రభుత్వం ఏ విశ్వాసాన్నీ కించపరచదు. ప్రతి భక్తుని మనోభావాలను గౌరవించడం మా ప్రభుత్వ విధానం. కాబట్టి ఈ అంశాన్ని అనవసర వివాదంగా మార్చడం సరికాదని అన్నారు. ఇది భక్తి, విశ్వాసాలకు సంబంధించిన అంశం కాదు. ట్రస్టుల లక్ష్యాలు, వాటి నిబంధనలు, పరిపాలనా విధానాలకు సంబంధించిన అంశం మాత్రమే. సనాతన ధర్మ పరిరక్షణతో పాటు ప్రతి భక్తుని విశ్వాసాన్ని గౌరవించడం కూటమి ప్రభుత్వం, దేవాదాయ శాఖ యొక్క స్పష్టమైన విధానం. సాయిబాబా భక్తుల విశ్వాసాన్ని గౌరవిస్తాం. అదే సమయంలో సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ట్రస్టుల లక్ష్యాలను కూడా గౌరవిస్తాం. వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ఎవరూ నమ్మవద్దని మంత్రి కోరారు.

# స్వల్పంగా దిగిన బంగారం ధరలు



**హైదరాబాద్,జూన్24 (రిపబ్లిక్ న్యూస్):** బంగారం కొనాలనుకునే వారికి శుభవార్త. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు మెల్లగా దిగి వస్తున్నాయి. అమెరికా డాలర్ బలపడడం, అక్కడి బాండ్ రాబడులు పెరగడం వంటి కారణాలతో పసిడికి డిమాండ్ తగ్గుతోంది.గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,44,330గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,32,300గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుదలను నమోదు చేశాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,40,000గా ఉంది.

------

# తెలంగాణలో విస్తరించిన నైరుతి

**వారంపాటు జోరు వర్షాలు పడే అవకాశం**

**హైదరాబాద్,జూన్24 (రిపబ్లిక్ న్యూస్):**



నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు తెలంగాణ అంతటా విస్తరించడంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. ఈ వారం రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. నారు వేసుకోవడం ఆలస్యం అవుతోందని అన్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఉష్ణ పరిస్థితుల వల్ల ఈ ఏడాది కాస్త మందకొడిగా సాగిన పవనాలు.. జూన్ 8న రాష్ట్రాన్ని తాకినప్పటికీ, తెలంగాణను పూర్తిగా కమ్మేయడానికి దాదాపు 15 రోజుల సమయం తీసుకున్నాయి. ఈ ప్రభావంతో సోమవారం నుంచి మంగళవారం వరకు పలు జిల్లాల్లో రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం కూనారంలో ఏకంగా 17.1 సెం.మీల వాన పడింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఇదే అత్యధికం కావడం విశేషం. హైదరాబాద్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురవగా.. రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాల్లో వానలు దంచికొట్టాయి. వీటితో పాటు సంగారెడ్డి, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, జగిత్యాల, ములుగు, ఆదిలాబాద్ జిల్లాల్లో మంగళవారం పగటిపూట కూడా వర్షాలు ఊపందుకున్నాయి. రాబోయే బుధ, గురు, శుక్రవారాల్లో మరిన్ని భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 24న జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు జోరుగా సాగనున్నాయి. ఆ మరుసటి రోజు (25వ తేదీన) ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుంది. 26వ తేదీన ఈ ప్రాంతాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరు వానలు పడతాయని అధికారులు స్పష్టం చేశారు.

# హాస్టల్ వాష్‌రూమ్‌లో యువతి ప్రసవం

**కిటికీ నుంచి శిశువు బయటకు విసిరివేత**

**యువతిని నీలోఫర్‌కు తరలించిన సిబ్బంది**

**హైదరాబాద్,జూన్24 (రిపబ్లిక్ న్యూస్):**



గోల్కొండ ప్రాంతంలో ఉన్న ఓ విద్యార్థినుల హాస్టల్‌లో ఓ విద్యార్థిని ప్రసవం తీవ్ర కలకలం రేపింది. హాస్టల్‌లో ఉంటున్న ఓ యువతి బాత్‌రూంలో ప్రసవించగా, అనంతరం నవజాత శిశువు మృతి చెందడం ఆందోళనకు గురిచేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, హాస్టల్‌లో నివసిస్తున్న యువతి అకస్మాత్తుగా బాత్‌రూంలో ప్రసవించింది. అనంతరం శిశువు మృతి చెందినట్లు గుర్తించారు. శిశువు వెంటిలేటర్ ప్రాంతం నుంచి కింద పడేయడంతో మరణించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే శిశువు మృతికి గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. ఘటనలో మరో ముఖ్యమైన అంశం యువతి గర్భవతి అనే విషయం హాస్టల్ సిబ్బందికి తెలియకపోవడం. హాస్టల్‌లోనే ఉంటున్న విద్యార్థిని గర్భవతి అయినప్పటికీ ఎవరూ గుర్తించలేకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. దీనిపై కూడా పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. యువతిని చికిత్స నిమిత్తం నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. మరోవైపు, శిశువు మృతదేహాన్ని పోలీసులు మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించే ఏర్పాట్లు చేశారు. ఘటనతో హాస్టల్‌లోని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. యువతి గర్భానికి, శిశువు మృతికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. కేసు దర్యాప్తులో భాగంగా యువతి బావ పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఒక యూట్యూబర్ తీసిన సినిమాకు భారత్‌లో వసూళ్ల వర్షం!

హాలీవుడ్‌లో ఓ చిన్న హారర్ సినిమా బాక్సాఫీస్ వద్ద పెను సంచలనం సృష్టిస్తోంది. 26 ఏళ్ల కర్రీ బార్కర్ దర్శకత్వం వహించిన 'అబ్సెషన్' చిత్రం భారత్‌లో ఊహించని విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ఇప్పటివరకు మన దేశంలో రూ.79 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, 2026లో అతిపెద్ద హాలీవుడ్ హిట్‌గా నిలిచింది.

కేవలం రూ.7.5 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, భారీ అంచనాలతో విడుదలైన 'ప్రాజెక్ట్ హెయిల్ మేరీ' (రూ.75 కోట్లు) వసూళ్లను అధిగమించడం విశేషం. భారత్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన హాలీవుడ్ చిత్రాల జాబితాలో 'అబ్సెషన్' ప్రస్తుతం 28వ స్థానంలో ఉంది. మరో కోటి రూపాయలు వసూలు చేస్తే 'అవెంజర్స్: ఏజ్ ఆఫ్ అల్ట్రాన్' (రూ.80 కోట్లు) రికార్డును కూడా దాటేస్తుంది.

ఒకప్పుడు యూట్యూబర్‌గా ఉండి, దర్శకుడిగా మారిన 26 ఏళ్ల కర్రీ బార్కర్ ఈ విజయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ముఖ్యంగా భారత్‌లో తన సినిమాకు ఈ స్థాయిలో ఆదరణ లభిస్తుందని తాను ఊహించలేదని అన్నారు. ప్రేక్షకులు సినిమాలోని సన్నివేశాలను రీక్రియేట్ చేస్తూ కామెడీ వీడియోలు చేయడం, ఫ్యాన్ ఆర్ట్ గీయడం వంటివి చూసి షాక్‌కు గురయ్యానని తెలిపారు.




ఈ విజయం అల్గారిథమ్‌ల కంటే ఫిలిం మేకర్స్‌పై నమ్మకం పెంచడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నట్లు బార్కర్ పేర్కొన్నారు. యువ దర్శకులు మంచి కాంట్రాక్టులు, క్రియేటివ్ కంట్రోల్ సాధించుకోవాలని సూచించారు. కాగా, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 334 మిలియన్ డాలర్లకు పైగా వసూలు చేసి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది.



## చరణ్‌పై మోడీ ప్రశంసలతో పులకించా

### ఎక్స్ వేదికగా చిరంజీవి ఆనందోత్సాహం

మెగాస్టార్ చిరంజీవి తన కుమారుడు రామ్ చరణ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఇటీవల 'పెద్ది' సినిమాతో సూపర్ హిట్‌ను అందుకుని టాప్ ట్రెండింగ్‌లో ఉన్న రామ్ చరణ్ రిపబ్లిక్ టీవీ నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో గెస్ట్‌గా పాల్గొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ రామ్ చరణ్‌ను న్యూ ఏజ్ మెగాస్టార్ అని సంబోధించారు. దీనిపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ సుమతీ శతక పద్యంతో తన పోస్ట్‌ను ప్రారంభించారు. 'పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడే పుట్టదు, జనులా పుత్రుని గనుగొని పొగడగా, పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ'. అని రాస్తూ కొడుకు పుట్టగానే తండ్రికి నిజమైన సంతోషం కలగదని, సమాజంలో ఆ కొడుకు గొప్పతనాన్ని చూసి జనాలు మెచ్చుకున్నప్పుడే ఆ తండ్రికి నిజమైన ఆనందం కలుగుతుందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమంలో రామ్ చరణ్‌ను న్యూ ఏజ్ మెగాస్టార్ అని సంబోధించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని చిరంజీవి తెలిపారు. ఇలాంటి ప్రతిష్టాత్మక వేదికలపై చరణ్‌కు లభిస్తున్న గుర్తింపు, గౌరవం చూస్తుంటే ఒక తండ్రిగా గర్వంగా ఉందన్నారు.

## వారణాసి షూటింగ్‌కు మహేశ్‌బాబు బ్రేక్

### మళ్లీ జూలై1 నుంచి పాల్గొంటారని సమాచారం

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో బి జీ గా ఉ న్న



మహేష్ బాబు తాజాగా చిన్న విరామం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వెకేషన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. రీసెంట్‌గా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మహేష్ బాబు తన భార్య నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితారలతో కలిసి కనిపించారు. ఎయిర్‌పోర్ట్‌లో కుటుంబంతో కలిసి కనిపించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వారణాసి' షూటింగ్‌కు మహేష్ బాబు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు స్పష్టమైంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, మహేష్ బాబు జూలై 1నుంచి మళ్లీ 'వారణాసి' షూటింగ్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. వరుసగా నెలల తరబడి షూటింగ్‌లో పాల్గొన్న అనంతరం కుటుంబంతో కొంత సమయం గడపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు పాత్రల గురించి వస్తున్న వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సినిమాలో ఆయన 'రుద్ర' పాత్రలో కనిపించడమే కాకుండా, శ్రీరాముడి పాత్రలో కూడా ద్విపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్లు, అడ్వెంచర్ సన్నివేశాలు సినిమా ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక ఈ చిత్రంలో 'మందాకిని' పాత్రలో కనిపించనుంది. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. ముఖ్యంగా ఈ చిత్రాన్ని పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. అంతర్జాతీయ స్థాయి విజువల్స్, సాంకేతిక విలువలతో రూపొందుతున్న ఈ సినిమాను పలు భారతీయ భాషలతో పాటు విదేశీ భాషల్లో కూడా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

--------------

## మీనాక్షి చౌదరి న్యూ ట్రావెల్ వైబ్!

:
టాలీవుడ్ లక్కీ బ్యూటీ మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలో నిత్యం ట్రెండింగ్‌లో ఉంటారు. తన గ్లామరస్, స్టైలిష్ లుక్స్‌తో యూత్‌ను కట్టిపడేసే ఈ ముద్దుగుమ్మ, తాజాగా తన బిజీ లైఫ్ నుంచి కాస్త బ్రేక్ తీసుకుని నేపాల్ వెళ్లారు. అక్కడ దిగిన బ్యూటిఫుల్ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటూ.. "నేపాల్ ఎడిషన్ బోలెడన్ని మోమోస్, గుళ్లు, మరియు సరళత్వంలోనే అందం" అంటూ క్యాప్షన్ పెట్టారు. స్టైల్‌తో పాటు ట్రెడిషన్‌ను మిక్స్ చేసిన ఆమె లేటెస్ట్ ట్రావెల్ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం.. నేపాల్ పురాతన కట్టడాల్లో మీనాక్షి సందడి: నేపాల్‌లోనే అత్యంత పురాతనమైన, పవిత్రమైన బౌద్ధ పుణ్యక్షేత్రం బ్యాక్‌డ్రాప్‌లో మీనాక్షి ఈ ఫోటోలు దిగారు. చుట్టూ దట్టమైన చెట్లు, పొడవైన రాతి మెట్లు, సాంప్రదాయ చిన్న రాతి స్థూపాలు, కలర్‌ఫుల్ బౌద్ధ ప్రార్థన జెండాల మధ్య ఆమె నడుచుకుంటూ వెళ్తున్న విజువల్స్ చాలా పీస్‌ఫుల్‌గా ఉన్నాయి. అక్కడ స్థానిక సంస్కృతిని ప్రతిబింబించే కళాఖండాల మధ్య మోడ్రన్ ట్రావెల్ వైబ్స్‌తో మీనాక్షి ఎంతో హుందాగా కనిపించారు. ఈ టూర్‌లో మీనాక్షి వేసుకున్న డ్రెస్సింగ్ స్టైల్ ఫ్యాషన్ లవర్స్‌ను బాగా ఆకట్టుకుంటోంది. ఆమె బ్లాక్ క్రాప్ టాప్‌పై, వైట్ షార్ట్-స్లీవ్ షర్టును ష్రగ్‌లా లూజ్‌గా వేసుకున్నారు. దీనికి మ్యాచ్ చేస్తూ కింద రెడ్ అండ్ ఆరెంజ్ కాంబినేషన్‌లో ఉన్న జైపురి స్టైల్ మ్యాక్సీ స్కర్ట్ ధరించారు. ఇక ఈ ట్రెడిషనల్ స్కర్ట్‌తో పాటు తలపై ఒక క్లాసీ హెడ్‌స్కార్ఫ్, స్టైలిష్ రౌండ్ సన్‌గ్లాసెస్ పెట్టుకుని మోడ్రన్ లుక్‌కి కాస్త ట్రెడిషనల్ టచ్ ఇచ్చి అదరగొట్టేశారు.






## 'గాసిప్' సినిమా చూడాల్సిందే

మనం సరదాగా మాట్లాడే మాటలు ఇతరుల జీవితాల్ని ఎలా ప్రభావితం చేస్తాయో తెలియాలంటే మా 'గాసిప్' సినిమా చూడాల్సిందే' అంటున్నారు దర్శకుడు వైభవ్ కౌండిన్య. ఆయన తెరకెక్కించిన ఈ చిత్రంలో రాశీ సింగ్ ప్రధాన పాత్ర పోషించగా.. యతి రేమెళ్ల నిర్మించారు. రవివర్మ, మహేశ్ యడ్లపల్లి, పృథ్వీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 26న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సాయికిరణ్ అడివి ఇటీవల హైదరాబాద్‌లో ట్రైలర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు వైభవ్ కౌండిన్య మాట్లాడుతూ.. 'మాటకు చాలా శక్తి ఉంది. ఒక మాట మనిషిని నిలబెట్టగలదు. అదే మాట అతడిని కూల్చగలదు. అందుకే ఇతరుల గురించి మాట్లాడేటప్పుడు బాధ్యత ఉండాలని సందేశాన్నిచ్చే చిత్రమిది. నా జీవితంలో.. నా మిత్రుల జీవితాల్లో జరిగిన కొన్ని నిజ సంఘటనలు దీంట్లో ఉన్నాయి. ఇదొక మంచి భావోద్వేగభరిత ప్రయాణం. కచ్చితంగా అందర్నీ ఆలోచింపజేస్తుంది' అన్నారు. 'ఇది నాకెంతో ప్రత్యేకమైన సినిమా. ఒక చిన్న గాసిప్ ఓ వ్యక్తి జీవితాన్ని ఎలా తలకిందులు చేస్తుందో చూపించే కథ. దీన్ని థియేటర్లలో చూసి ఆదరించాలని కోరుకుంటున్నా' అన్నారు నటి రాశీ సింగ్.

--------------



## శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో ఈత

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఈత' అధికారిక టీజర్ విడుదలైంది. 'ఛావా' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ బయోపిక్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద, లావణి నృత్య కళాకారిణి విఠాబాయి నారాయణగాంకర్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణదీప్ హుడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో శ్రద్ధా కపూర్ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. గర్భవతిగా ఉండి కూడా స్టేజ్ పై నృత్యం చేయడం, ప్రసవ వేదన అనుభవిస్తూనే కళ కోసం రంగస్థలంపైకి రావడం వంటి భావోద్వేగ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. 'మంచంపై పడి చనిపోతే నన్ను ఒక నిస్సహాయురాలిగా గుర్తుంచు కుంటారు. అదే నృత్యం చేస్తూ చనిపోతే ఒక చరిత్రగా నిలిచిపోతాను' అంటూ శ్రద్ధా కపూర్ చెప్పే డైలాగ్ రోమాలు నిక్కబొడుస్తున్నాయి. ఇక ఈ చిత్రం 2026 ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.

## మాట్లాడినా..మాట్లాడకున్నా తప్పే..

### ధర్మన్ సినిమా లాంచ్‌లో రజనీకాంత్ ఆవేదన

తనపై జరుగుతున్న ట్రోలింగ్ గురించి అసహనం వ్యక్తం చేశాడు నటుడు సూపర్ స్టార్ రజనీకాంత్. తాజాగా చెన్నైలో జరిగిన 'ధర్మన్' సినిమా లాంచ్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, బహిరంగంగా మాట్లాడాలంటే ఇప్పుడు భయంగా ఉందని చెప్పారు. తాను మాట్లాడినా సమస్యే, మౌనంగా ఉన్నా సమస్యే అవుతోందని రజినీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. వేదికపైకి మాట్లాడమని పిలిస్తే భయంగా ఉందని, ఎందుకంటే తాను మాట్లాడితే అది తనకు కాకపోయినా మీకు సమస్య అవుతుందని ఆయన అన్నారు. ఒకవేళ మౌనంగా ఉంటే మౌనంగా ఎందుకు ఉన్నాడు అని ఎగతాళి చేస్తారని చెప్పారు. అదే మాట్లాడితే ఇప్పుడు ఎందుకు మాట్లాడాడు, అసలు మాట్లాడకుండా ఉండాల్సింది అని విమర్శిస్తారని తెలిపారు. ఇక



చాలా ఏళ్ల తర్వాత తనకు ఒక విషయం అర్థమైందని, మనల్ని ఇష్టపడని వాళ్లకు మనం ఏం చేసినా నచ్చదని, ఇష్టపడేవాళ్లు మనం ఏం చేసినా నచ్చుతుందని అనుకోవడం మూర్ఖత్వమని రజినీ అన్నారు. ప్రతి ఒక్కరూ మనల్ని మెచ్చుకుంటారని ఆశించడం సరికాదని, జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఇక సినిమాల విషయానికి వస్తే, రజినీకాంత్ 'ధర్మన్' చిత్ర షూటింగ్ గురువారం నుంచి ప్రారంభించబోతున్నారు. ఈ సినిమాను కమల్ హాసన్ నిర్మిస్తుండగా అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించబోతున్నాడు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు సూపర్‌స్టార్ రజినీకాంత్ బహిరంగంగా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పలేదంటూ సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై రజినీకాంత్ స్పందించారు. 'ధర్మన్' లాంచ్ కార్యక్రమంలో ఆయన ఈ వివాదానికి తెరదించారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మీడియా అడిగిన ప్రశ్నకు రజినీకాంత్ బదులిస్తూ, తామిద్దరం ఇప్పటికే వ్యక్తిగతంగా మాట్లాడుకున్నామని దీనిపై చర్చలు అవసరం లేదని తెలిపాడు. జూన్ 22న ముఖ్యమంత్రి విజయ్ 52వ పుట్టినరోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, కమల్ హాసన్, కీర్తి సురేష్, ఖుష్బూ సుందర్, మోహన్‌లాల్, త్రిష సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు బహిరంగంగా శుభాకాంక్షలు తెలిపారు. అయితే విజయ్‌కి రజినీకాంత్ విష్ చేయకపోవడంపై కొందరు ట్రోల్స్ చేయడం మొదలుపెట్టారు. గతంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కూడా రజినీకాంత్ బహిరంగంగా స్పందించకపోవడంతో ట్రోల్‌కి గురికాగా.. మరోసారి ఆయనను టా÷-గ్గ÷ట్ చేశారు నెటిజన్లు. అయితే తాజాగా ఈ వివాదానికి ముగింపు పలికాడు రజనీకాంత్.

# తంగడంచ చెరువుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**క్షేత్రస్థాయిలో చెరువు పనులపై కలెక్టర్ సమీక్ష**

**నీటి నిల్వ పెంపుపై అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు**

**చెరువు అభివృద్ధిలో నిర్లక్ష్యానికి తావులేదు**

**ప్రజల అవసరాలకు అనుగుణంగా చెరువు అభివృద్ధి పనులు**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్):** జలధార - జలహారతి కార్యక్రమం కింద తంగడంచ చెరువులో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించే విధంగా, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో తంగడంచ చెరువు పరిధిలో చేపడుతున్న ఫీడర్ ఛానల్, నీటి ప్రవాహ మార్గాల అభివృద్ధి, చెరువు కట్టల బలోపేతం, నిల్వ సామర్థ్య పెంపు పనులపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, తంగడంచ చెరువు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. చెరువులోకి నీటి ప్రవాహాన్ని మెరుగుపరిచే ఫీడర్ ఛానల్ పనులు పూర్తిస్థాయిలో అమలైతే గతంలో కంటే అధికంగా నీటి నిల్వ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కేవలం పనులు పూర్తి చేయడమే కాకుండా, వాటి ద్వారా చెరువు నిల్వ సామర్థ్యం ఎంత పెరుగుతుందో, భూగర్భ జలాల రీఛార్జ్ ఎంత మేరకు మెరుగుపడుతుందో స్పష్టమైన వివరాలతో అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. చెరువు పరిధి, ఫీడర్ ఛానళ్లు, సప్లై ఛానళ్లు, ఆక్రమణల వివరాలు, ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం, అదనంగా సృష్టించగల నిల్వ సామర్థ్యం తదితర అంశాలపై సమగ్ర స్కెచ్‌లు రూపొందించాలని ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. తంగడంచ చెరువును కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా గ్రామ ప్రజలు, రైతులకు ఉపయోగపడే ఆదర్శ జలవనరుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు. చెరువు అభివృద్ధి ద్వారా సాగునీటి లభ్యత పెరగడంతో పాటు భూగర్భ జలాల మట్టాలు మెరుగుపడేలా చర్యలు ఉండాలని తెలిపారు. డీఎంఎఫ్ నిధులతో చేపడుతున్న పనుల్లో ప్రతి రూపాయి ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. పనుల అమలులో జాప్యం లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, నాణ్యతలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆదేశించారు. చెరువు పరిసరాల్లో అక్రమ తవ్వకాలు, ఆక్రమణలు, భూవినియోగ మార్పులపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు భూముల పరిరక్షణకు సంబంధించి పూర్తి వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జలధార - జలహారతి కార్యక్రమం ద్వారా చెరువుల అభివృద్ధి, నీటి నిల్వ పెంపు, భూగర్భ జలాల రీఛార్జ్, గ్రామీణ జీవనోపాధి బలోపేతం లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జలవనరుల ఎస్ఈ శివశంకర్, డ్వామా పీడీ సూర్యనారాయణ, భూగర్భ జల శాఖ డీడీ రఘురామ్, ఇరిగేషన్ డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

## మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో స్వచ్ఛమైన తాగునీటి కోసం ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభం

**-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**






**నంద్యాల బ్యూరో, జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్):** ప్రజలకు, శిక్షణా కార్యక్రమాలకు హాజరయ్యే వారికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్ ఓవాటర్ ప్లాంట్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలను కల్పించడం అభినందనీయమన్నారు. మానవ వనరుల అభివృద్ధి కేంద్రానికి ఆర్ ఓ ప్లాంట్ కాంట్రాక్టర్ జగన్ రెడ్డి ఉచితంగా ఆర్వోవాటర్ ప్లాంట్‌ను అందించడం పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అలాగే సుమారు 2.80 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న ఈ ఆర్ఓ ప్లాంట్ ద్వారా కేంద్రానికి వచ్చే అధికారులు, సిబ్బంది, శిక్షణార్థులు స్వచ్ఛమైన తాగునీటిని పొందగలరని పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో స్వచ్ఛమైన తాగునీటి పాత్ర ఎంతో కీలకమని, ఇటువంటి కార్యక్రమాలు ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొని ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.

## విపత్తు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**



**నంద్యాల బ్యూరో, జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో సంభవించే ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 2026 సంవత్సరానికి సంబంధించిన రెండో విడత జిల్లా విపత్తు నిర్వహణ కమిటీ సమావేశాన్ని జెసి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తుల ప్రభావాన్ని పూర్తిస్థాయిలో తగ్గించేందుకు శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమన్నారు. ముఖ్యంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదల వల్ల ప్రజలకు, పంటలకు ఎలాంటి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కుందూ నది నుంచి పాలేరు, మద్దిలేరు వాగుల ద్వారా వరద నీరు కాలనీలు మరియు గ్రామాల్లోకి ప్రవేశించకుండా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద బండ్లు, రక్షణ గట్లు బలోపేతం చేయాలని ఆదేశించారు. మహానంది మండలంలో పాలేరు వాగు వరదల కారణంగా సుమారు ఐదు ఎకరాల మేర పంట నష్టం సంభవిస్తున్న నేపథ్యంలో, కల్వర్టుల ఎత్తును పెంచి పొలాల్లోకి నీరు చేరకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే బనగానపల్లె మండలంలో లో- లెవల్ బ్రిడ్జిల వద్ద వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆత్మకూరు మండలంలోని నిప్పులవాగు, కొత్తపల్లి మండలంలోని ఎద్దులపల్లి వాగు, భవనాశి వాగుల పరివాహక ప్రాంతాల్లో అధిక వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో కూడా విపత్తు నిర్వహణ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**ముఖ్యఅతిథిగా హాజరైన నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ కుమారి ఎం.జావళి**






**నంద్యాల క్రైం, జూన్ 24, (రిపబ్లిక్ న్యూస్):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు, ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల అయ్యలూరు మెట్ట, నంద్యాలలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ కుమారి ఎం.జావళి ఆల్ఫోన్స్, విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, యువతలో క్రమశిక్షణ, బాధ్యతాయుత ప్రవర్తన, సరైన నిర్ణయాల ప్రాముఖ్యత గురించి ఆమె వివరించి విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. తాలూకా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని, సమాజాన్ని వ్యసన రహిత భారతంగా తీర్చిదిద్దడంలో ప్రతి విద్యార్థి బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమానికి సహకరించిన ఈగిల్ నంద్యాల జిల్లా ప్రతినిధులు మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి కార్యక్రమ విజయానికి తోడ్పడ్డారు. కళాశాల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, సభను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా యువత భవిష్యత్తుకు పెను ముప్పుగా మారుతున్న నేపథ్యంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం ద్వారా విద్యార్థులు తమ విద్యా, వ్యక్తిత్వ, వృత్తి అభివృద్ధిపై దృష్టి సారించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థి వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణలో ఎన్.ఎన్.ఎస్, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ యూనిట్లు సమన్వయంతో పనిచేసి విశేష కృషి చేశాయి. ఈ కార్యక్రమం ముగింపులో విద్యార్థులు "మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ" స్వీకరించి, ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన, ఉత్పాదక జీవితాన్ని గడపాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా, వ్యసన రహిత భారత నిర్మాణంలో తమ వంతు బాధ్యతను గుర్తు చేసే వేదికగా నిలిచింది.

## ఆదాయ పెంపులో నిర్ణీత లక్ష్యాలను అధిగమించాలి

**జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**



**నంద్యాల బ్యూరో, జూన్24 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ఆదాయ పెంపులో నిర్ణీత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అధిగమించడానికి కృషి చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా తదితర విభాగాల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఆర్ఓ రామునాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో ఆదాయ పెంపుకు ప్రతి శాఖ అధికారులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని అందుకు తగిన విధంగా రాణించాలన్నారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించి గతేడాదితో పోలిస్తే ప్రస్తుతం రూ.190.95 కోట్ల రూపాయలతో 7 శాతం వృద్ధి సాధించడం జరిగిందన్నారు. వాణిజ్య పన్నులకు సంబంధించి వార్షిక లక్ష్యం రూ.440 కోట్ల లక్ష్యం నిర్దేశించగా అందులో ఇప్పటి వరకూ రూ.177 కోట్ల మేరకు ఆర్జించడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి ఏప్రిల్ మాసం నుండి జూన్ మాసం వరకు రూ.57.15 కోట్ల మేర నిర్దేశించగా ఇప్పటి వరకూ రూ.51.88 మేర లక్ష్యాన్ని సాధించడం జరిగిందని అందులో మెరుగైన పురోగతి సాధించాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మైనింగ్ శాఖకు సంబంధించి ప్రస్తుత ఏడాదికి మేజర్/మైనర్ మినరల్స్ కు సంబంధించి రూ.193 కోట్లు, మైనర్ మినరల్స్ సంబంధించి రూ.86 కోట్లు మొత్తంగా రూ.279 కోట్ల రూపాయలు నిర్దేశించగా ఇప్పటి వరకూ రూ.50.75 కోట్ల మేర ఆదాయాన్ని సాధించడం జరిగిందన్నారు. లీగల్ మెట్రాలజీ శాఖకు సంబంధించి వారికి కేటాయించిన లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు. జిల్లా అభివృద్ధికి అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేసి జిల్లా ఆర్థికంగా అభివృద్ధి చేయాలని చర్యలు చేపట్టాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## నంద్యాల లో వైద్య విద్యా సదస్సు

**. నంద్యాల ఐఎంఏ, హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అపోలో ఆసుపత్రి సంయుక్త నిర్వహణ**

**. వక్తలుగా పాల్గొన్న హైదరాబాద్ అపోలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ రాహుల్ లక్ష్మీనారాయనన్**




వైద్య విద్యా సదస్సులు ప్రసంగిస్తున్న హైదరాబాద్ అపోలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి.

**నంద్యాల జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అపోలో ఆసుపత్రి సహకారంతో స్థానిక మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు నిరంతర వైద్య విద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. హైదరాబాద్ అపోలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ రాహుల్ లక్ష్మీనారాయనన్ ముఖ్య వక్తలుగా పాల్గొని మల్టీమీడియా సహకారంతో ప్రసంగించారు. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ప్రసంగిస్తూ వెన్నెముక శస్త్ర చికిత్సలో నూతన విధానాలపై వైద్యులకు అవగాహన కల్పించారు. డాక్టర్ రాహుల్ లక్ష్మీనారాయనన్ మాట్లాడుతూ కాలు రక్తనాళాలలో రక్త సరఫరా సమస్యలు వచ్చినప్పుడు అనుసరించాల్సిన శస్త్ర చికిత్స విధానాలను వివరించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు ప్రాక్టీస్ చేసినంత కాలం తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం పెంచుకుంటూ ఉండాలని, తద్వారా నూతన వైద్య విధానాలు, పరికరాలపై అవగాహన కలిగి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు,రాష్ట్ర ఐఎంఏ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్,అపోలో ఆసుపత్రి ప్రతినిధి రమణ, అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు, పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఫార్మసీ కళాశాలలో మత్తుపదార్థాల అవగాహన సదస్సు.





**నంద్యాల జూన్ 24: జూన్24 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ "శాంతిరామ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ" లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తుపదార్థాల నిర్మూలన మరియు వాటి దుష్ప్రభావాలపై గురువారం ఒక భారీ అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... నేటి యువతే దేశానికి వెన్నెముక అని, అలాంటి యువత క్షణికానందం కోసం మత్తుపదార్థాల (డ్రగ్స్, గంజాయి) బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు.

సదస్సులోని ముఖ్యమైన అంశాలు:

దుష్ప్రభావాలపై అవగాహన: డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలను మరియు వాటి వల్ల కుటుంబాలు ఎలా రోడ్డున పడుతున్నాయో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.

చట్టపరమైన చర్యలు: మత్తుపదార్థాల రవాణా, విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరంగావిధిస్తున్నారు ఎదురయ్యే కఠినమైన శిక్షలు మరియు వాటి వల్ల కెరీర్ ఎలా దెబ్బతింటుందో హెచ్చరించారు. ఫార్మసీ విద్యార్థుల పాత్ర: ఫార్మసీ విద్యార్థులుగా సమాజంలో మందుల దుర్వినియోగాన్ని అరికట్టడంలో మరియు ప్రజల్లో అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తునిచ్చే కొన్ని రకాల మాత్రలు, సిరప్‌లను విక్రయించకుండా నిఘా ఉంచాలన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని, కళాశాల క్యాంపస్‌ను "డ్రగ్-ఫ్రీ క్యాంపస్"గా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కోరారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com